
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 30, డిసెంబర్ 2025 16 పేజీలు





ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

2వ పేజీలో..

## మున్సిపల్ ఎన్నికలకు
# కసరత్తు

వార్డుల వారీగా ఓటర్ లిస్టుల తయారీ, పోలింగ్ స్టేషన్లు మ్యాపింగ్ కు నోటిఫికేషన్ జారీ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 మునిసిపాలిటీలు

# పల్లె పట్నమైంది

ఉపాధికి దూరమైంది

విలీన గ్రామాల కూలీలకు దక్కని 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

పట్టణాలకు తప్పని వలసలు



గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో పల్లెలకు ఉండే ప్రత్యేకత క్రమంగా కనుమరుగవుతోంది. వ్యవసాయ ఆధారిత జీవన విధానం క్షీణించగా, కూలీలకు ఉపాధి మార్గాలు మూసుకుపోయాయి. ముఖ్యంగా విలీన గ్రామాల పేద కూలీలు నేడు రెండు పాలనల మధ్య ఇరుక్కొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికి ప్రధాన ఆధారమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఉపాధి హామీ) విలీన గ్రామాల్లో అమలుకు నోచుకోవడం లేదు. మరోవైపు పట్టణ పాలనలో భాగమైన కారణంగా

2 లో..

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** మున్సిపాలిటీల్లో విలీనం అయిన గ్రామాల్లో పేద కూలీల జీవితం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. గ్రామీణ ఉపాధికి ఆధారమైన ఉపాధి హామీ పనులు నిలిచిపోగా, పేదల కోసం తీసుకొచ్చిన 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' వంటి సంక్షేమ పథకాలు కూడా అందని పరిస్థితి నెలకొంది. పల్లె ప్రయోజనాలు పోయి, పట్టణ హక్కులు రాక విలీన గ్రామాల కూలీలు రెండు పాలనల మధ్య నలుగుతున్నారు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో కుటుంబ పోషణ కష్టమై, వేలాది మంది కూలీలు పట్టణాల బాట పడుతున్నారు. నిర్మాణ రంగం, ప్రైవేట్ పనులే తాత్కాలిక జీవనాధారంగా మారాయి. దీంతో గ్రామాల్లో వృద్ధులు, పిల్లలే మిగిలిపోతుండగా, సామాజిక వ్యవస్థ క్రమంగా విచ్ఛిన్నమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పల్లె జీవితం పట్నపు పాలనలో కలిసిపోయింది.

## యూరియాకు..
# కొరత లేదు

అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి డిసెంబర్ 29

నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో

2 లో..






2 లో..

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు

**సూర్యాపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను,స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి

## పల్లె పట్నం మైంది..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పేదల సంక్షేమ పథకాలు కూడా అందడం లేదు. ఫలితంగా కూలీల కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. గ్రామాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోవడం, ఉపాధి హామీ పనులు నిలిచిపోవడంతో రోజు గడవడమే భారంగా మారింది. దీంతో విలీన గ్రామాల ప్రజలు ఉపాధి కోసం పట్టణాల బాట పడుతున్నారు. నిర్మాణ రంగం, హోటళ్లు, చిన్నచిన్న ప్రైవేట్ పనులే జీవనాధారంగా మారుతున్నాయి. ఇది గ్రామీణ సమాజాన్ని ఖాళీ చేస్తూ, పట్టణాలపై అదనపు భారం మోపుతోంది. పల్లె నుంచి పట్నంగా మారిన గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తిగా అభివృద్ధి కాలేదు, అలాగే గ్రామీణ సంక్షేమ పథకాలు కొనసాగడం లేదు. ఈ మధ్యంతర పాలనా లోపమే కూలీల జీవితాలను అస్తవ్యస్తం చేస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పల్లె పట్నంగా మారినప్పటికీ, పేదల జీవితాల్లో మాత్రం చీకటే మిగిలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పట్నం అనే హోదా మాత్రమే మిగిలింది..**

గ్రామం అనే గుర్తింపు పోయింది.. పట్నం అనే హోదా వచ్చింది. కానీ అభివృద్ధి మాత్రం అడుగంటింది. మున్సిపాలిటీల్లో విలీనం అయిన గ్రామాల కూలీల జీవితం నేడు ఉపాధి లేమితో అస్తవ్యస్తంగా మారింది. ఒకవైపు గ్రామీణ సంక్షేమ పథకాలు నిలిచిపోగా, మరోవైపు పట్టణ పథకాలు అందని పరిస్థితిలో విలీన గ్రామాల పేద కూలీలు రెండు పాలనల మధ్య నలుగుతున్నారు. విలీనానికి ముందు వ్యవసాయ పనులు, ఉపాధి హామీ పనులే కూలీలకు ప్రధాన జీవనాధారం. ఏడాదికి సగటున 80 నుంచి 100 రోజుల వరకు ఉపాధి లభించేది. అయితే మున్సిపాలిటీ పరిధిలోకి వెళ్లిన వెంటనే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తిగా నిలిచిపోయింది.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందని ద్రాక్ష..**

రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గ్రామీణ ప్రాంతాలకే పరిమితం కావడంతో విలీన గ్రామాల కూలీలకు దక్కడం లేదు. గ్రామ పంచాయతీ హోదా పోయినా, పట్టణాల్లో అమలయ్యే ప్రత్యామ్నాయ సంక్షేమ పథకాలు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సెంటు భూములు లేకుండా ఏడాదిలో 20 రోజులు ఉపాది హామీ పథకంలో పనులు చేసిన కుటుంబానికి సంవత్సరానికి 12,000 చొప్పున ఆర్థిక సాయం అందించే బృహత్కర పథకం కింద వచ్చే నిధులు సైతం మున్సిపాలిటీల విలీనం పుణ్యమాంటూ నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలకు అందకుండా పోయాయి. ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఉపాధి పథకాన్ని అనుసంధానం చేసి 90 పని దినాలు ఉపాధి హామీ రోజుకు 307 రూపాయల చొప్పున అందే నిధులు సైతం అందకుండా పోతున్నాయి.

**పట్టణాలకు తప్పని వలసలు...**

ఉపాధి లేక కూలీలు హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, విజయవాడ ,బొంబాయి ,మద్రాస్ వంటి పట్టణాల వైపు వలస వెళ్తున్నారు. విలీన గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి పేరుతో తీసుకున్న నిర్ణయాలు పేదల పాలిట శాపంగా మారకూడదని ప్రజలు కోరుతున్నారు.

**ఉమ్మడి జిల్లాలో విలీనమైన గ్రామాలు ఇవే...**

గత ప్రభుత్వం పురపాలికలకు సమీపంలో ఉగ్రామాలను 2022 ఆగస్టులో విలీనం చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొత్తగా నందికొండ, హాలియా, చండూరు, చిట్యాల, చౌటుప్పల్ ,నేరేడుచర్ల ,మోత్కూరు, తిరుమల గిరి, ఆలేరు, పోచంపల్లి మున్సిపాలిటీలను కొత్తగా ఏర్పాటు చేశారు. వీటి పరిధిలో సుమారుగా 36 గ్రామాలను నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలో వీలీనం చేశారు. హాలియా మున్సిపాలిటీలో ఇబ్రహీంపేట, ఆలీనగర్, ఆనుముల, అనుముల వారి గూడెం, ఈశ్వర్ నగర్, గంగారెడ్డి నగర్ ,హాలియా వంటి గ్రామాలు విలీనం జరిగింది. అదే చండూరు మున్సిపాలిటీలో చండూరు ,అంగెడిపేట ,చిట్యాల మున్సిపాలిటీలో చిట్యాల, శివన్న గూడెం, చౌటుప్పల్ మున్సిపాలిటీలో చౌటుప్పల్ ,లక్కారం, తంగడపల్లి, తాళ్ల సింగారం, లింగోజిగూడెం మోత్కూర్ మున్సిపాలిటీలో మోత్కూరు, బుజిలాపురం, కొండగడప ,తిరుమలగిరి మున్సిపాలిటీలో తిరుమలగిరి, మాలిపురం, అనంతారం, నందాపురం పోచం పల్లి మున్సిపాలిటీలో పోచంపల్లి ,ముక్తాపూర్ ,రేవనపల్లి యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో యాదగిరిగుట్ట, పెద్దరెడ్డిగూడెం, పాతగుట్ట తదితర గ్రామాలు 2018 ఆగస్టు 2న విలీనం జరిగింది.

## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రైవేటు భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు వివరాలను సమర్పించాలని, అట్టి భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మార్చుకోవాలని, లేనిచో జనవరి 26 న ు ం డి అ ట్టి , కా ర్యా ల య ా ల క ు అద్దెచెల్లింపులు, నిలిపివేయబడతాయనితెలిపారు. త్రైమాసికంలో వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, ఏ శాఖలోను అసంపూర్తిగా పెండింగ్ పనులు ఉండకూడదని కలెక్టర్ అన్నారు. గురుకులాల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ:తెలంగాణ ప్రభుత్వం 202627 విద్యా సంవత్సరం కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ అలాగే జనరల్ గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశాల కొరకు అలాగే 6 నుండి 9 వ తరగతి బ్యాక్ లాగ్ ఖాళీల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయటం జరిగిందని చివరి తేది 2101 2026 అని పరీక్ష తేది : 2202 2026 న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:09 వరకు ఉంటుందని దరఖాస్తు ను ఆన్ లైన్ లో సమర్పించాలని దరఖాస్తు చేసుకునేందుకు కులం, ఆదాయం, ఆధార్, బర్త్ సర్టిఫికేట్, పాస్ ఫొటో, స్టడి కండక్ట్ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని విద్యార్థులు అందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్, కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 20 దరఖాస్తులు, జిల్లా పంచాయతీ అధికారికి 5, వైద్య ఆరోగ్య శాఖ అధికారికి 5, ఎస్ ఈ ట్రాన్స్కో కు 4 మిగిలిన 20 దరఖాస్తులు వివిధశాఖలకిచెందినవని, మొత్తం 54 దరఖాస్తులు, వచ్చాయాని వాటిని పరిష్కరిం చేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు , ఆర్డీఓ వేణు మాదవ్, డిఎఫ్ఓ సతీష్, మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, ఇరిగేషన్ అధికారి, జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి, సి పి ఓ కిషన్ నాయక్, డి ఈ ఓ ఆశోక్, డి ఐ ఈ ఓ బాను నాయక్, డి ఎం హెచ్ ఓ వెంకట రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## మున్సిపల్ ఎన్నికలకు కసరత్తు

గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో సహకార సంఘాల ఎన్నికలు జరుగుతాయని అనుకున్నారు. కానీ ప్రభుత్వము సహకార సంఘాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ తరహాలో నామినేటెడ్ చేసే ఆలోచనలు ఉంది. దీంతో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు కసరత్తు ప్రారంభించింది. సోమవారము మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ల జాబితాల తయారీ పోలింగ్ స్టేషన్ల మ్యాప్ గురించి నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసింది. దీంతో మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వము కసరత్తు చేస్తున్నట్లు అర్థమవుతుంది. నల్గొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వము నిధులు మంజూరు చేయాల్సి ఉన్నందున మున్సిపల్ ఎన్నికలపై ప్రభుత్వము దృష్టి సారించింది. 2020 జనవరి 22న మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. అదే నెల 25వ తేదీన ఫలితాలను ప్రకటించారు. 28న కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. ఈ పాలకవర్గాల పదవీ కాలము ఈ సంవత్సరం జనవరి 27న ముగిసింది. నాటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. 11 మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో మున్సిపాలిటీలు ఉన్నాయి. దీంతో సమస్యలు పేరుకు పోతున్నాయి. ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. నిధుల కొరతతో మున్సిపాలిటీల పరిధిలో అభివృద్ధి పనులకు ఇబ్బంది కలుగుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వము మున్సిపాలిటీ ఎన్నికలకు కసరత్తు చేస్తుంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించడానికి కొంత సమయం ఉండడంతో మున్సిపాలిటీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. మున్సిపాలిటీలకు కొత్త పాలకవర్గాలు ఏర్పడితేనే 40:30:30 నిష్పత్తిలో అమృత్ 2.0 వంటి పథకాల కింద రావలసిన నిధులు వస్తాయి. అంతేకాకుండా ఆర్థిక సంఘం నిధులు కూడా వస్తాయి. ఈ నిధులతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా నిధులను కేటాయిస్తారు. వాటితో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ లిస్టులో తయారీ పోలింగ్ స్టేషన్లో మ్యాపింగ్ 2026 జనవరి 10వ తేదీ లోపు ప్రకటించాలని ప్రభుత్వము నోటిఫికేషన్ జారీ చేయడంతో జనవరి లో మున్సిపల్ లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ లోపు ఓటర్ల నమోదు ప్రక్రియ జాబితాల ప్రకటన చేస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 19 మున్సిపాలిటీల పరిధిలో గతంలో జరిగిన ఎన్నికల ప్రకారము 6,57,901 మంది ఓటర్లు ఉన్నారు. నల్లగొండ జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల పరిధిలో 3,11,120 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 1,52,290 90 మంది ఉండగా పురుషులు 1,57,827 మంది ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు ముగ్గురు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం ఓటర్లు 2,14,490 మంది ఉన్నారు. మహిళలు 1,04,414 మంది పురుషులు 1,04,075 నంది ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు ఒకరు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల పరిధిలోమొత్తం ఓటర్లు 1,32,291 మంది ఉన్నారు. వారిలో పురుషులు64,900 మంది మహిళలు 67,373 మంది ట్రాన్స్ జెండర్లు 18 మంది ఉన్నారు. ఓటర్ల నమోదు ద్వారా ఓటర్ల సంఖ్య పెరగనుంది. వచ్చే జనవరి 10 నాటికి ఓటర్ల నమోదు, జాబితాల ప్రకటన అనంతరము మొత్తం ఓటర్ల వివరాలు క్లారిటీ వస్తుంది. ఇక గ్రామాల్లో మున్సిపల్ ఎన్నికల హడావుడి ప్రారంభం కానుంది. వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ ల తయారీ కి సంబంధించి నోటిఫికేషన్ జారీ కావడంతో ఆశావాహులు ఎన్నికల సమరానికి సిద్ధం కానున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేనాటికి రిజర్వేషన్లు కూడా తెలుస్తాయి. ఇక ఇప్పటినుంచి వివిధ పార్టీల నాయకులు ఎన్నికల సమరానికి సన్నద్ధం కానున్నారు.




## నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

రబీ సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో యూరియా పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. ఈ రబీ సీజన్లో నల్గొండ జిల్లాకు 74,955 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాం కాగా, ఇప్పటివరకు రైతులు 35378 మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని తెలిపారు. మండలాలలో ప్రస్తుతం 2730.9 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అంతేకాక 10,527 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాకు కూడా అందుబాటులో ఉందని ,మొత్తం 13936 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇంకా అవసరమైన యూరియా ను ఇండెంట్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జిల్లాకు పంపిస్తున్నదని కలెక్టర్ వెల్లడించారు. యూరియా సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నదని, ఎవరైనా ప్రైవేటు డీలర్లు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, నిర్దేశించిన పరిమాణం కన్నా ఎక్కువ యూరియాను అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా5 సంవత్సరాల పాటు వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అవసరమైనంత యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు యూరియా కై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆన్లైన్లో యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునేందుకు ఎలాంటి సమస్యలు లేవని, ఒకవేళ ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు రైతులకు సహకరిస్తారని తెలిపారు. కౌలు రైతులు సైతం ఈ యాప్ ను వినియోగించుకోవచ్చని తెలిపారు. యూరియాకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800425142 కు లేదా రాష్ట్రస్థాయిలోని హెల్ప్ లైన్ నెంబర్ 1800 5995779 ను సంప్రదించవచ్చని చెప్పారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద షామియానా తో పాటు, తాగునీటిని ఏర్పాటు చేయాలని, ప్రతి అమ్మకం కేంద్రంలో కనీసం 3 కు తక్కువ కాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా అమ్మకాలను ఉదయం 6 గంటల నుండి ప్రారంభించాలని ఆమె ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా ఉద్యాన శాఖ డిడి కే .సుభాషిని హాజరయ్యారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

**(మొదటి పేజీ తరువాయి..)**

చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వల్లో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఈ రోజు వరకు 6,191 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు 15,611 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న నిల్వలు సాగుకు పూర్తిగా సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని యూరియా సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి యూరియా సేల్ కౌంటర్ వద్ద షామియానా, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 6.00 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. యూరియా పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీపంలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులను కోరారు.

# యువ చైతన్య ర్యాలీతో ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టింది

తనకు నామినేటెడ్ పదవి వచ్చినా రాకపోయినా

కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహంగా పని చేస్తా!

యువ చైతన్య కార్యక్రమం విజయవంతం చేసినందుకు

పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు

నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



**నల్గొండ టౌన్ డిసెంబర్ 29, ప్రమాద వార్త:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యువ చైతన్య కార్యక్రమం విజయవంతమై పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపిందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ.. యువ చైతన్య కార్యక్రమం ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి పార్టీ శ్రేణులంతా నల్గొండ నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా 3,000 వేల మందికి పైగా తరలివచ్చారని అన్నారు. యువ చైతన్య కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పార్టీ శ్రేణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎలాంటి పదవి వచ్చినా రాకపోయినా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో ఇదే ఉత్సాహంతో పని చేస్తానని స్పష్టం చేశారు. యువ చైతన్య ర్యాలీతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అపోహలు తొలగిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి పార్టీలో కష్టపడి పని చేస్తున్నామని అన్నారు.పార్టీలో యువకులంతా చురుకుగా పనిచేస్తున్నారని తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థులకు 60 శాతం సీట్లు కేటాయించిందని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 70 పైగా విజయం సాధించారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపాలిటీ ఎన్నికలలో ఇదే ఉత్సాహంతో పని చేస్తూ అత్యధిక స్థానాలలో అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన ప్రతి ఒక్కరూ ఉత్సాహంతో పని చేస్తున్నారని తెలిపారు. తాను ఆర్టీసీ చైర్మన్ పదవి కోరుకున్నప్పటికీ ఇచ్చిన ఇయ్యక పోయినా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు పోతారని పేర్కొన్నారు. బిజెపి మాదిరిగా తాము మతతత్వ రాజకీయాలు చేయమని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ యువ చైతన్య ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బాబా, మామిడి కార్తీక్ గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, కెవిఆర్ సతీష్, కొప్పు నవీన్, పిల్లి యాదగిరి, పెరిక మహేష్, రంజిత్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

రామన్నపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన బొడిగె నరేష్ (35) అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై డి.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 28న ప్రతి రోజు లాగానే వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి తిరిగి సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో నరేష్ కు ఫోన్ చేసిన లేపకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు నరేష్ అన్న బొడిగె రమేష్ కు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులతో కలిసి పొలం వద్దకు చేరుకొని సుమారు సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాలకు పొలం వద్దనే ఉన్న ముత్యాలమ్మ గుడి వెనకాల ఉన్న బురద మడిలో మునిగి చనిపోయి ఉన్నట్లు గమనించినట్లు తెలిపారు. మృతునికి ముగ్గురు సంతానం ఉన్నట్లు మృతుడు ప్రమాదవశాత్తు బురదలో జారిపడిపోయాడా, మరి ఏ ఇతర కారణాల వల్ల మృతి చెందాడా అనే విషయంపై విచారణ జరుపుతున్నట్లు స్థానిక ఎస్సై డి నాగరాజు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

చింతపల్లి డిసెంబరు 29 ప్రభాత వార్త:



మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లైఫ్ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో సోమవారం నరేందర్ రెడ్డి కాంప్లెక్స్ ముందు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ కుమార్ అన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి ఆదరణ లభించిందన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 450 మందికి పైగా ప్రజలకు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా ముందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.లైఫ్ స్టార్ హాస్పిటల్ నందు అత్యధునిక పరికారాలతో కార్పొరేట్ స్థాయి లో పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందిస్తునట్టు తెలిపారు.మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరైన వారికి తగు వైద్య సూచనలు అందించడం జరిగిందన్నారు.వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు.తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన లైఫ్ స్టార్ హాస్పిటల్ యాజమాన్యనికి, సిబ్బందికి, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు వందనపు ఆంజనేయులు,ముచ్చర్ల యాదగిరి, లింగంపల్లి వెంకటయ్య,బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్,సిద్దిక్ బాబా, సలీం, జహంగీర్, కుకడాపు రామకృష్ణ, వనం శేఖర్, గోవిందు యాదగిరి,కొప్పుల శ్రీను, దాచేపల్లి మధు, హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ శ్రీనివాస్, మోహిన్, లక్ష్మణ్, సిబ్బంది వెంకటేష్, కృష్ణ, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరి ముత్తమ్మ మృతి బాధాకరం

....వింజమూరి శంకర్



**చింతపల్లి డిశంబరు 29 ప్రభాత వార్త :** వర్కాల గ్రామానికి చెందిన వింజమూరి ముత్తమ్మ మృతి బాధాకరం అని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వింజమూరు శంకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యం అందజేశారు. గ్రామంలో 6వ వార్డుసభ్యుడిగా గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా ప్రజలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నల్ల పాండు, వింజమూరి శ్యామ్, వింజమూరి రవి, విజయ్, గిరి, బిక్షం, పాప కంటి జ్యోతి, పూదరి పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నల్గొండ రూరల్ డిసెంబర్ 29, ప్రభాతవార్త: నల్గొండ మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన రమ్య సైక్లింగ్ లో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రమ్యను అభినందిస్తూ సైక్లింగ్ లో జాతీయ స్థాయిలో సైతం రాణించాలని, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయిలో ఆడేందుకు అర్హత సాధించిన రమ్యకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరఫున 10000 రూపాయలు, జిల్లా యంత్రాంగం తరుపున 12,500/రూపాయలు మంజూరు చేశారు. జాతీయ స్థాయిలో సైతం మెడల్ సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన ఎన్. రమ్య చిన్నప్పుడే తండ్రిని కోల్పోగా తల్లి కూలీ పనులు చేస్తూ డిగ్రీ చదివిస్తున్నది. హైదరాబాదులోని సరోజినీ నాయుడు వనిత కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న రమ్య సైక్లింగ్ పై ఆసక్తితో ప్రైవేట్ లో సైక్లింగ్ నేర్చుకొని హైదరాబాదులో నిర్వహించిన ఖేలో ఇండియా సైక్లింగ్ లో పాల్గొనడం జరిగింది. అంతేకాక తెలంగాణ రాష్ట్ర స్థాయిలో సైక్లింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయికి అర్హత పొందింది. ఉత్తరాఖండ్లో నిర్వహించిన ట్రాక్ నేషనల్, ఒడిస్సా రోడ్ నేషనల్ ట్రాక్ లో పాల్గొనడం జరిగింది. సైక్లింగ్ లో రమ్య ప్రతిభను గుర్తించిన జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సోమవారం జిల్లా కలెక్టర్ తో రమ్య జాతీయ స్థాయిలో పాల్గొనే విషయం చర్చించగా, జిల్లా కలెక్టర్ రమ్యను అభినందిస్తూ జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనేందుకు గాను జిల్లా యంత్రాంగం తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడలు అభివృద్ధి అధికారి అక్బర్ అలీ ఉన్నారు.



## నూతన సంవత్సర వేడుకలు

## ప్రజలు శాంతియతంగా జరుపుకోవాలి

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి, 29 డిసెంబర్ ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలను పీఏ పల్లి, గుడిపల్లి మండలాల ప్రజలు ఆరోజు అర్ధరాత్రి గ్రామా లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలని గుడిపల్లి ఎస్సై డి నరసింహులు ప్రకటన ద్వారా కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీ నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలో ఏర్పాటు చేయడం, డీజేలు భారీ సౌండ్ బాక్స్ లతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చేపడితే సంబంధించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు, ఆరోజు రాత్రి మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో కూడా ప్రత్యేకత తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు, కావున ప్రజలందరూ కుటుంబం సభ్యులతో కలిసి ఇంట్లోనే వేడుకలను ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు, తల్లిదండ్రులు పిల్లలపైన పర్యవేక్షణ ఉంచాలని ఆయన సూచించారు, ఉమ్మడి పీఏ పల్లి, గుడిపల్లి మండల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలందరికీ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న రెవెన్యూ అధికారులు



**అనంతగిరి డిసెంబర్ 29 ప్రభాత వార్త:**

కోదాడ మండలం నుండి అనంతగిరి మండల పరిధిలోకి అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ ను మండల రెవిన్యూ అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ తాసిల్దార్ కార్యాలయానికి తరలించి సీజ్ చేసినట్లు తహసిల్దార్ హిమబిందు తెలిపారు. రెవెన్యూ అధికారుల హెచ్చరికలను బెకతర్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అక్రమ ఇసుక దారులకు హెచ్చరికలు జారీ చేశారు. అనుమతులు లేకుండా కోదాడ మండల పరిధిలోని మంగళ్ తండా గ్రామ శివారులో గల పాలేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లో అనంతగిరి మండలం పరిధిలోకి రవాణా చేస్తున్నట్లు సమాచారం మేరకు పోలీస్ అధికారుల సహాయంతో ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా మండలంలో ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన ట్రాక్టర్ జరిమానా విధించారు. రూట్ మార్చి ఇసుక రవాణా మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా పై అధికారులు ఉక్కు పాదం మోపుతున్న క్రమంలో కోదాడ మండలం పరిధిలోని మంగళ్ తండా గ్రామం నుండి అనంతగిరి మండలం వైపు ఇసుక ట్రాక్టర్లను మలిపి గొండ్రియల, తమ్మర వైపుగా కోదాడ పట్టణంలోకి చేరి ఇసుక మాఫియా కొనసాగిస్తున్నారు. మంగళ్ తండా నుండి విజయవాడ హైవే మీదగా కోదాడ చేరవలసిన వాహనాలను అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో గుట్టుచప్పుడు కాకుండా అనంతగిరి మండలం వైపుగా ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇసుక రీచ్ పాయింట్ల వద్ద నుండి రాకుండా ఇతర అక్రమ మార్గాల నుండి ఇసుకను తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పంట పొలాలకు వెళ్లే దారి తీర్చిదిద్దిన సర్పంచ్

**అనంతగిరి డిసెంబర్ 29 ప్రభాత వార్త:**



ఎన్నికల సమయంలో గెలిచేందుకు ఏవేవో చెబుతారు. అవి చేస్తాం ఇవి చేస్తాం అని హామీ ఇస్తారు. గెలిచి కుర్చీ ఎక్కాక హామీ గురించి అడిగితే సాకులు చెబుతారు ఇదీ రాజకీయ నాయకులపై ప్రజలకున్న నిశ్చితాభిప్రాయం. చాలా మంది హామీలను విస్మరిస్తారు. అందుకే ఈ పరిస్థితి కానీ నూటికో కోటికో ఒక్కరు అన్నట్లుగా కొందరు మాటమీద నిలబడతారు. ఆరు నూరైనా చెప్పిన పని చేస్తారు. ఆ కోవలోని మండలంలోని మొగలాయి కోట గ్రామ సర్పంచ్ లింగా రామతారక సత్యనారాయణ రెడ్డి నిలిచారు. గెలిచినా నాటి నుండి తనయుడు మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి సహకారంతో గ్రామంలో అనేక సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రజలతో శబాష్ అనిపించుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా సోమవారం పంట పొలాల్లోకి వెళ్లి దారి శిథిలమైంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవాళ్ళు సర్పంచ్ చొరవతో జేసివితో రహదారి శుభ్రం చేయించి రోడ్డును తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట నిలబెట్టుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఏడో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



**చిలుకూరు, డిసెంబర్ 28, ప్రభాత వార్త**

కర్ల రాజేష్ మరణానికి కారణమైన చిలుకూరు ఎస్ ఐ సురేష్ రెడ్డి పై చర్యలు తీసుకొని అధికారికంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ప్రకటించి బాధ్యులైన పోలీస్ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద హత్యాయత్నం కింద అరెస్టు చేయాలని ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ లు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మండల కేంద్రంలో ఏడవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. రాజేష్ కేసు పై నిర్లక్ష్యం వహించిన డి. ఎస్. పి, ఎస్పీ లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, ఎం ఎస్ పి హుజూర్నగర్ ఇన్చార్జి ప్రసాద్ మాది గఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పంగు సూరిబాబు, నాయకులు సిద్దెల శ్రీనివాస్, కందుకూరి కృష్ణమూర్తి, మేరిగా రామారావు ముదిగొండ నరేష్. గురవయ్య, సైదులు, సత్యం మల్లయ్య పాల్గొన్నారు.

## రాజేష్ మృతి కారణమైన ఎస్ఐ ను సస్పెండ్ చేయాలి



**అనంతగిరి డిసెంబర్ 29 ప్రభాత వార్త:**

కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడిగా భావిస్తున్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని మండల కేంద్రంలోనీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు, జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన పోరాట ఫలితంగా ఇప్పటికే ఒక సీఐను సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. చిలుకూరు ఎస్ఐ బలమైన సామాజిక వర్గం కావడం వల్లే కేవలం ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేసి బీసీ అయిన రూరల్ సీఐపై సస్పెండ్ వేటు వేశారని విమర్శించారు. రాజేష్ మృతికి కారణమైన ఎస్సై సురేష్ రెడ్డి నీ సస్పెండ్ చేసే వరకు ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. 70 సంవత్సరాల స్వాతంత్ర్య దేశంలో కూడా ఎస్సీ, ఎస్టీలపై ఇంకా దాడులు కొనసాగడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు, మండల నాయకులు నగరికంటి కిరణ్, బొడ్డు రణధీర్, రాజశేఖర్, జగరయ్య తదితర పాల్గొన్నారు

## వాయిలసింగవరం సర్పంచ్ ఘన సన్మానం

**అనంతగిరి డిసెంబర్ 29 ప్రభాత వార్త:**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో విజయం సాధించిన పరిధిలోని వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసరావును మండల పరిషత్ కార్యాలయం అది కాదు ఘనంగా సన్మానించారు. మండల ఎంపీడీవో హరి సింగ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేసి సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా ఎన్నికల బరిలో ఘన విజయం సాధించిన నందిగామ శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా ఎంపీడీవో హరి సింగ్ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టిట్ గా నందిగామ శ్రీనివాసులు వాయిలసింగవరం గ్రామానికి ఉపాధి హామీ పథకం కూలీలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. అలాగే గ్రామ సర్పంచ్ గా శ్రీనివాసులు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అన్నిటిని నెలవేర్చి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధి హామీ పథకం ఇన్ చార్జి ఏపీవో నూకబత్తిని వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీలక్ష్మి, సురేష్, స్రవంతి, సీవో మహేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## సమస్యలపై వినతి పత్రం అందజేత

**చిలుకూరు, డిసెంబర్ 28, ప్రభాత వార్త**



వ్యవసాయ కార్మిక సంఘం సమస్యలపై మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆర్ ధ్రువ కుమార్ కి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ బి, జి రాజి 2025/ 197 బిల్లును రద్దు చేయాలన్నారు. ఎం ఎన్ ఆర్ జి 2025 చట్టాన్ని కొనసాగించాలని సంవత్సరానికి 125 నుండి 200 రోజులు పనులు కల్పించాలన్నారు. సంవత్సరంలో రెండుసార్లు సోషల్ ఆడి టు రద్దు చేయాలన్నారు. ఉపాధి పెండింగు బిల్లులను సత్వరమే చెల్లించాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థినిని అభినందించిన లెక్చరర్లు

**నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**



రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ ఎన్ఎస్ఎస్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎం.ఎల్.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాదులో ఈనెల 22 నుండి 28 వరకు 7 రోజులపాటు జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు 2025 కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపుకు సూర్యాపేట జిల్లా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మల్లేపల్లి. మానస అత్యంత ప్రతిభను కనబరిచి విజయవంతంగా పూర్తి చేసుకుని హైదరాబాద్ రీజినల్ కోఆర్డినేటర్ ఎం రామకృష్ణ , ఎన్ఎస్ఎస్ స్టేట్ ఆఫీసర్ రమావత్ సైదా గార్ల చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ను స్వీకరించింది. సోమవారం నడిగూడెం కళాశాల లో ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ బోధన, బోధనేతర సిబ్బంది మానసను అభినందించారు. ఈ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు దేశంలోని 12 రాష్ట్రాల నుండి అనగా.. గుజరాత్, మధ్యప్రదేశ్, భోపాల్, మహారాష్ట్ర, తమిళనాడు, హర్యానా, పంజాబ్, ఒరిస్సా, కర్ణాటక, కేరళ, తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థినీ, విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. ఈ క్యాంపులో నడిగూడెం కళాశాల నుండి మానస పాల్గొనడంతో మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**



మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో సర్పంచ్ గోసుల రాజేష్ అభివృద్ధి పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. పరిశుభ్రత, పారిశుద్ధ్య పనులను, శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సరీ పనులను ప్రారంభించారు. గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, శివరాత్రి వీరబాబు, సంకోజు కరుణాచారి, ఉమా, మనోజ్, స్వరూప, అర్జున్ రావు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు డబ్బాతో మద్యం వ్యాపారి నిరసన

**మద్యం షాపునకు అనుమతి ఇవ్వలేదంటూ ఎక్సైంజ్ కార్యాలయం ఎదుట బైఠాయింపు**

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

హాలియా ఎక్సేంజ్ శాఖ అధికారులు తనను వేధింపులకు గురి చేస్తూ మద్యం షాప్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం లేదని తనకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య దిక్కు అని మద్యం వ్యాపారి నూకల విద్యాసాగర్ రెడ్డి పురుగుల మందు డబ్బాతో నిరసనకు దిగారు. ఎక్సైంజ్ పో లీసుల తీరుకు నిరసనగా మద్యం వ్యాపారి విద్యాసాగర్ రెడ్డి సోమవారం హాలియాలోని ఎక్సైంజ్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దవూర మండల కేంద్రంలో టెండర్ ద్వారా తనకు మద్యం షాపు వచ్చిందని మద్యం షాపును ఏర్పాటు చేసుకునేందుకు



ఎక్సైంజ్ అధికారులు అనుమతి ఇవ్వకుండా నెల రోజులుగా నన్ను నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నాగార్జునసాగర్, తిరుమలగిరి (సాగర్) ప్రాంతాల్లో నా పేరు మీద ఉన్న మద్యం షాపులపై చిన్న చిన్న కారణాలతో అక్రమ కేసులు పెట్టి మద్యం షాపులు మూసివేసేందుకు ఎక్సైంజ్ శాఖ అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైంజ్ అధికారుల వేధింపులతో తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని అధికారులు స్పందించి తనకు మద్యం షాపు ఏర్పాటుకు అనుమతి ఇవ్వకపోతే ఆత్మహత్య తన కుటుంబానికి శరణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ కార్యాలయం ఎదుట విద్యాసాగర్ రెడ్డి నిరసన చేస్తున్న విషయాన్ని హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ తెలుసుకొని ఘటన స్థలం వద్దకు చేరుకున్నారు. విద్యాసాగర్ రెడ్డికి నచ్చచెప్పి నిరసన విరమింప చేశారు. ఇట్టి విషయంపై ఎక్సైంజ్ సీఐ కల్పనను వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనల మేరకే తాము చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు.




## తనకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించిన మహిళ



**గుర్రంపోడు, ప్రభాతవార్త డిసెంబర్ 29 :**

తన భర్త తరపు నుండి తనకు న్యాయం కావాలని ఒక మహిళ సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని నల్లగొండ దేవరకొండ ప్రధాన రహదారిపై ధర్నా చేసింది. వివరాల్లోకి వెళ్ళితే.. గుర్రంపోడు మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన గోగుల విజయ లక్ష్మి తన భర్త గోగుల లింగయ్య తనను వేధిస్తున్నాడని గతంలో కోర్టుకు వెళ్లినా ప్రయోజనం లేదని తన భర్త తరపు నుండి తనకు న్యాయం చేయాలని తన ఇద్దరు పిల్లలతో దాదాపు అరగంట సేపు ధర్నా నిర్వహించగా అనంతరం పోలీసులు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లడంతో ధర్నాను విరమించింది.

## స్నేహితుని కుటుంబానికి చేయూత.



**త్రిపురారం, డిసెంబర్ 29. ప్రభాసవార్త:**

ప్రమాదంలో మరణించిన స్నేహితుని కుటుంబానికిట్రైబల్ గురుకులం అలుమిని అసోసియేషన్ తరుపున అతని సహచర అసోసియేషన్ పూర్వ విద్యార్థులు దానావత్ రవి నాయక్,మధు నాయక్, జగన్, చక్రవర్తి లు రూ 10,000/ల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచి నేనా వత్ జ్యోతి కాంతారావు, మాజీ సర్పంచ్ హనుమంతు నాయక్ తదితరులున్నారు.

## గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**పెద్దవూర డిసెంబర్ 29 ప్రభాతవార్త**

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్ అన్నారు. మండల పరిధిలోని చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ కృష్ణ వాటర్ ఇంటింటికి రావడం లేదు అని తెలుసుకొని మిషన్ భగీరథ వాటర్ ఏఈ వారి సిబ్బందితో కలిసి వాటర్ ప్రాబ్లం రాకుండా చేయాలని, వారితో కలిసి గ్రామపంచాయతీలోని పంపింగ్ పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఉప సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, కార్మిక సంఘం అ ధ్య క్షు లు చిన్నపాక రమేష్ , దున్న నరేష్ బొంగరాల జంగయ్య, మం డే లింగ య్య, కంచర్ల చెన్నయ్య, రాంబాబు, గొర్ల మహేష్, అయితే బో యి న వెంకన్న బద్రి వెంకన్న, నరేందర్ రెడ్డి, బోడ బిక్షం, గొర్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

## నీటి శుద్ధీకరణ యంత్రం బహుకరణ

**తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :**

పోతారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో తాగునీటి సమస్యను గుర్తించి మాజీ సర్పంచ్ బొమ్మన కృష్ణమూర్తి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు శ్రీనివాస్ పాఠశాలకు రూ.13వేల విలువగల వాటర్ ఫిల్టర్‌ను సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో పోతారం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి బాలయ్య, గ్రామ సర్పంచ్ సుంకు అంజయ్య, ఉప సర్పంచ్ బెజ్జంభవాని రవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## .. జాతీయ స్థాయి కోకో పోటీలకు సాగర్ గురుకుల అనిల్ ఎంపిక

## .. జిల్లాస్థాయి కోకో పోటీలకు అజయ్ కార్తీక్

**నాగార్జునసాగర్ ప్రభాతవా ర్త డిసెంబర్ 29**



బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి కోకో పోటీలకు అనిల్,జిల్లా స్థాయి కోకో పోటీలకు అజయ్,కార్తీక్,లు ఎంపి కఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సాగర్ బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న అనిల్ కుమార్ ఈనెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మైత్రివనం మైదానంలో నిర్వహించిన తెలంగాణ కోకో అంతర్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభను చూపినట్టు తెలిపారు ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు కర్ణాటక బెంగళూరు నిర్వహించు జాతీయస్థాయి కోకోపోటీలలో పాల్గొననున్నట్టు పేర్కొన్నారు అలాగే నవంబర్ నెలలో భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి కోకో పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అజయ్ కార్తీక్లు ఎంపికైనట్టు తెలిపారు నలగొండ జిల్లా జట్టుకు కెప్టెన్ గా అజయ్ వ్యవహరిస్తున్న నారని తెలిపారు,ఈనెల 30వ తేదీ నుంచి జనవరి ఒకటో తేదీ వరకు వికారాబాద్ లో నిర్వహించనున్న ఎస్జిఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి కోకో పోటీలలో వీరు పాల్గొన్నారు,అనిల్‌ను జాతీయ స్థాయి, అజయ్ కార్తీక్ లు జిల్లాస్థాయి,పోటీలకు తీర్చిదిద్దిన ఏటీపీ సంతోష్ వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి అరుణ నరసింహ తదితరులను ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని,దానికి అనిల్ సాధించిన విజయమే నిదర్శనమని వారు పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీడీవో సుజాత, తహసిల్దార్ రఘు అన్నారు. సోమవారం అనుముల ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని నూతన సర్పంచులను ఘనంగా సన్మానించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులను వారు అభినందించారు. పార్టీలకు అతీతంగా సర్పంచులు ప్రజాసేవ చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేసి ప్రజల్లో విశ్వాసం పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై సాయి ప్రశాంత్, సూపర్ ఇండెంట్ లక్ష్మారెడ్డి, ఎంపీ ఓ నిరంజన్, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేస్తా.



**త్రిపురారం, డిసెంబర్ 29. ప్రభాతవార్త:.**

గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచేందుకు తన వంతు సహకారం అందిస్తానని మండలంలోని లో క్య తండా సర్పంచ్ నే నావత్ జ్యోతి కాంతారావు అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సుమారు 17వేల రూపాయల విలువ గల పాఠశాల యూనిఫామ్ లను మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్యనందించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు తమ సహకారం అందించాలన్నారు. అనంతరం సర్పంచ్ ని గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్, ఎమ్మెల్యే హెచ్ పి మేఘన ఏఎన్ఎం ధనలక్ష్మి, జీవిత, అంగన్వాడీ టీచర్ రాధ, గ్రామస్తులు లాలూ నాయక్, హుస్సేన్,స్వామి,పరమేష్ నాయక్, రంగానాయక్, భ గ్గు నాయక్ తదితరులున్నారు

## గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి

**రఘునాథపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామ అభివృద్ధికోసం సహకరించాలని జనగామ డీఆర్‌డీఓ పీడీ వసంత ఏపీడీ నూరోద్దీన్‌లకు స్థానిక కాంగ్రెస్ యువజన నాయకులు లోనే శ్రవణ్ కుమార్, మండల ఐకేపీ ఏపీఎం ఎల్లస్వామితో కలిసి విన్నవించారు. గ్రామంలోని మహిళలకోసం మహిళా కమ్యూనిటీ హాల్‌నిర్మాణం, అదేవిధంగా గ్రామపంచాయతీ భవనంకు కృషి చేయాలన్నారు. గ్రామం అభివృద్ధికి డిఆర్డిఓ అధికారులు సహకరించాలని కోరారు.

# క్రీడలు విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. అనుముల మండలం శ్రీనాథపురం గ్రామంలోని వేదాంత్ హైస్కూల్లో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని, మానసికంగా శారీరకంగా బలంగా ఎదగాలని ఆయన పిల్లలను ప్రోత్సహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులను వశిష్ట, వసుధ ,విక్రాంత్ అనే హౌసులుగా విభజించి లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, వాలీబాల్,



హ్యాండ్ బాల్, రన్నింగ్, క్రికెట్ తదితర క్రీడా పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ పోటీలను 29 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ మాదాను భరత్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ మాదాను అనిత రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలైకు తరలివెళ్ళిన తల్లాడ సర్పంచ్



**తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు సోమవారం శబరిమలైకు తరలివెళ్ళారు. అయ్యప్పదీక్షలో ఉన్న పెరిక తోటి అయ్యప్పలతో కలిసి స్థానిక శ్రీ కృష్ణ మందిరంలో ఇరుముడి కార్యక్రమం గురుస్వామి తనుగుల మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బంధు మిత్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు కార్యక్రమానికి తరలిరాగా, కార్యక్రమంలో గాదె నర్సింహారావు, గుడిపల్లి పుల్లయ్య, సీతారామిరెడ్డి హాజరు కాగా కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత
## ఏఓ తాజుద్దీన్ హామీతో ఆందోళన విరమణ



**తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

రబీ సీజన్‌కు సంబంధించి రైతులు యూరియా కోసం సొసైటి కార్యాలయానికి చేరుకోగా యాప్ ద్వారా బుక్ చేసుకున్న వారికే యూరియా ఇస్తామని చెప్పడంతో రైతులు నేరుగా ఇవ్వాలని రోడ్డెక్కడంతో ట్రాఫిక్ స్థంభించింది. రబీ సీజన్‌కు సంబంధించి ఇప్పుడిప్పుడే నాట్లు వేసుకుంటుండగా రైతులు రోజువారీలాగే జిరాక్స్‌లతో యూరియా పంపిణీ చేస్తారనుకుని సొసైటీ కార్యాలయానికి చేరుకోగా వ్యవసాయ శాఖ అధికారులు సొసైటీ సిబ్బంది యాప్‌లో దరఖాస్తు చేసుకున్నారా అని ప్రశ్నించగా లేదని చెప్పడంతో యాప్‌లో దరఖాస్తు చేసుకుంటేనే యూరియా పంపిణీ చేస్తామని కలాకండిగా చెప్పగా రైతులు రోడ్డెక్కారు. దీంతో పోలీస్‌లు స్థానిక ఏఓ ఎండి. తాజుద్దీన్‌కు సమాచారమివ్వగా ఆయన రైతుల వద్దకు వచ్చి యాప్‌లో నమోదు చేసుకోమని చెప్పి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళగా యాప్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు వెంటనే ఆందోళన విరమించారు. దీంతో కానిస్టేబుల్ ఆంగోతు శ్రీను సొసైటీ వద్ద రైతుల పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డు తీసుకుని పంపిణీ చేయించడంలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, సొసైటీ సిబ్బంది రైతులకు ఇబ్బంది లేకుండా స్టాక్ ఉన్న యూరియాను పంపిణీ చేశారు.

## తెల్లవారుఝామున తెల్లారిన బ్రతుకులు
## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి
## మృతులంతా జనగాం జిల్లాకు చెందిన వారు





**తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గిరి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. పూరిజగన్నాథ యాత్ర ముగించుకుని తల్లాడకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఓ దాబా వద్ద ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న లారీ మృత్యురూపంలో వచ్చి జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జనగాం జిల్లా జాఫర్‌గడ్ గ్రామానికి చెందిన ఐదుగురు తీర్థయాత్రలకు బయల్దేరారు. యాత్ర ముగించుకుని సోమవారం తెల్లవారుఝామున 4.30 కు సత్తుపల్లిలో ఇరానీ





ఛాయ్ తాగి 40 నిమిషాల వ్యవధిలో అంజనాపురం దాబా హోటల్ వద్దకు రాగానే తల్లాడ నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న లారీను ఢీకొన్న ప్రమాదంలో చిల్లర బాలకృష్ణ (కార్ డ్రైవర్), రాయల అనిల్ సంఘటనా స్థలంలోనే మృతిచెందగా తీవ్ర గాయాలైన అజయ్, కొలిపాక క్రాంతి, గట్టు రాకేష్‌లను చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా రాకేష్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. వీరు ముగ్గురు స్టేషన్ ఘన్‌పూర్ ఉప్పుగల్లు ప్రాంతానికి చెందిన వారు పోలీస్‌లు గుర్తించారు. సంఘటనా స్థలం హృదయ విదారకంగా మారింది. ప్రమాదంలో నుజ్జునుజ్జు కాగా, విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటేష్, సిబ్బంది చెన్నారావు, నరేష్, రాజా రంజిత్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఉన్న వారిని డోర్లు పగలగొట్టి జేసిబి సహాయంతో బయటకు తీసి క్షతగాత్రులను ఖమ్మం తరలించారు. పూరి జగన్నాథ రథయాత్ర ముగించుకుని మరో 3 గంటల వ్యవధిలో ఇంటికి చేరాల్సిన వారు విగతజీవులుగా మారడంతో ఆయా కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది.

## సంఘటనా స్థలంలో ఆర్తనాదాలు..

జనగాం జిల్లాకు చెందిన జాఫర్‌గడ్ స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతాలకు చెందిన ఐదుగురు కారులో తీర్థయాత్రకు బయల్దేరి అంజనాపురం వద్దకు రాగానే మృత్యు వు కబళించింది. కారులో క్షతగాత్రుల ఆర్తనాదాలతో కేకలు వేయ డంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీస్‌లకు సమాచారమిచ్చి వారు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్రీయ రహదారిపై ముగ్గురు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. ఈ మేరకు సీఐ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మునుగోడు వార్త

## బోయపల్లి సురేందర్ మృతి పట్ల సంతాపం



**చండూరు రూరల్, 29డిసెంబర్, ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్ బిగ్ టీవీ జిల్లా స్టాపర్ బోయపల్లి రమేష్ తండ్రి ఇటీవల గుండె పోటుతో మరణించారు.సోమవారం హాలియా సిఐ సతీష్ రెడ్డి,స్థానిక జర్నలిస్టులు వారి నివాసానికి వెళ్లి . బోయపల్లి సురేందర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి సంతాపం తెలిపారు .ఈ కార్యక్రమంలో బొడ్డు సతీష్ గౌడ్,కురుపాటి శ్రవణ్, బోయపల్లి రమేష్,గంట శ్రీనివాస్, సంగెపు మల్లికార్జున్,కర్నాటి వెంకటేష్,జక్కలి నాగరాజు,మాధగోని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్‌ను సందర్శించిన విద్యార్థులు



**కొండమల్లేపల్లి, 29డిసెంబర్, ప్రభాతవార్త:**

విద్యా విజ్ఞాన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థులు సోమవారం నాగార్జున సాగర్‌లోని పవర్‌ప్లాంట్‌ను సందర్శించి నీటిద్వారా విద్యుత్‌శక్తిని ఏ విధంగా తయారు అవుతుందో క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. పవర్ ప్లాంట్‌లో ఇంజనీర్లు విద్యార్థులకు నీటి ద్వారా టర్బైన్స్ తిరిగే విధానం,తద్వారా అయస్కాం తక్షేత్రం ఏర్పాటుద్వారా విద్యుత్ ఉత్పత్తి తదితర విషయాలను వివరించారు. ఉన్న 8టర్బైన్స్‌లో 7 జపాన్ దేశానికి సంబంధించినవి కాగా,ఒకటి బీహెచ్ యల్ మనం స్వదేశీ సాంకేతికతతో తయారు చేయబడిం దిగా విద్యార్థులకు వివరించారు.ఈ క్షేత్రపర్యటన ద్వారా విద్యార్థులు జల విద్యుత్‌శక్తి ఏ విధంగా తయారు అవుతుందనే విషయంపై అవగాహన పెంచు కున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వర రావు,మల్లెల జనార్దన్ రెడ్డి,కట్టెబోయిన శ్రీనివాసులు,జాను నాయక్,అశోక్, నాగార్జునేం కటయ్య, నాసిరుద్దీన్, బాబు,బాలాజీ, అనురాధ,విమల,రాధిక,శోభారాణి, వృత్తివిద్యా కోర్సు శిక్షకులు అశోక్,నరేష్ పాల్గొన్నారు.

## రహదారిపై కంపచెట్ల తొలగింపు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 29**



రహదారిపై విస్తరించి ఉన్న కంపచెట్ల కారణంగా వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నా యని తన దృష్టికి వచ్చిన వెంటనే నక్కలపల్లి నుండి తొండ్లాయి వరకు రోడ్డు వెంట ఉన్న కంప చెట్లను తొలగించే కార్యక్రమాన్ని సర్పంచ్ చినేటి సత్తయ్య సోమవారం ప్రారంభించారు. గ్రామంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాత్రి సమయాలలో ప్రయాణించే వారికి కంపచెట్ల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున సమస్య పరిష్కార దిశగా కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కనుక అంజయ్య, ఉప సర్పంచ్ దెంకల మల్లమ్మ సత్తయ్య, వార్డు సభ్యులు జోగు సైదులు, బి ఆర్ ఎస్ మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవికుమార్, కంచర్ల విజయ్ కుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ గాదరి జయమ్మ రాఘవులు


నకిరేకల్ ప్రభాకర్ డిసెంబర్ 29



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్,వార్డుమెంబర్లు,గ్రామ పెద్దలతో కలిసి గ్రామ మహిళా మణులకు ఇందిరమ్మ చీరలు అందించిన సర్పంచ్ .(ఈకార్యక్రమంలో) కార్యదర్శి పల్స రజిత, ఉపసర్పంచ్ బచ్చుపల్లి రామాలింగారావు ,ట్రైడైరెక్టర్ గొడ్డి సైదులు ,మార్కెట్ డైరెక్టర్ బొల్లేద్దు లక్ష్మయ్య ,వార్డు మెంబర్లు కొప్పుల వెంకన్న ,కందికంటి సైదమ్మవెంకన్న ,చింతల వీరయ్య ,బొల్లేద్దు తేజశ్వీనినాగరాజు ,పూల రమాదేవిసతీష్ ,రాచమళ్ళ సైదులు ,మాజీ ఉపసర్పంచ్ చింతల ,గ్రామ పెద్దలు బచ్చుపల్లి రాంకిషన్ రావు ,గుండాల సోమయ్య ,నకిరేకంటి అంజయ్య ,కొప్పుల వెంకన్న ,పెళ్ళ యాదగిరి ,తుమ్మల నాగేష్ ,బచ్చుపల్లి సుమన్ రావు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ మహిళామణులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 29



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో గల ఎంతో ప్రాచీనమైన, ప్రాశస్తం గల శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతిరోజు సూర్యోదయం ముందే తిరుప్పావై సేవ అర్చకులు కారంపూడి కృష్ణమాచారి వీణాచారి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నవి. తీవ్రమైన చలిని సైతం లెక్కచేయకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను భక్తి పారవశ్యంతో కొలుచుకుంటున్నారు. ఆదివారం 13వ రోజు ధనుర్మాసం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహింపబడినది తిరుప్పావై పాశుర పాటలు లలితా సహస్రనామం విష్ణు సహస్రనామం పల్లకి సేవ భజనలు నిర్వహించారు. ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్,పసునూరి పాండురంగయ్య,బెల్లి దశరథ, అయితరాజు రమేష్, బిళ్ళకంటి శ్రీకాంత్, కొప్పు నరసింహ, సామ కొండల్ రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు, జేరిపోతుల పద్మ, సబిత,మాధవి,గర్రె కలమ్మ, రంగ పద్మ, లింగేశ్వరి, పసునూరి పద్మ, గీత, దివిష తదితర మహిళ భక్తులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలను సోమవారం చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ మహిళలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంజు రాజు, వార్డు సభ్యులు రాచమళ్ళ మహేష్, లడే అనిత శ్రీనివాస్, నందిపాటి శ్రీనివాస్, వీబీకే వల్లందాసు కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లై ఓవర్ రోడ్డు నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలని ధర్నా

చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త



సంవత్సరం క్రితం శంకుస్థాపన చేయగా, నత్త నడక కంటే కూడా ఘోరంగా, హీనంగా చిట్యాల లోని ఫ్లైఓవర్ రోడ్డు నిర్మాణం సాగుతోందని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి విమర్శించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పట్టణ ప్రజలు ఉపయోగించే సర్వీస్ రోడ్లనే హైవే రోడ్లుగా మరల్చడం, అవి ట్రాఫిక్ ధాటికి, మోకాలి లోపలికి గుంతలు ఏర్పడడం, ప్రతి వాహనం టైర్లు ఎగిరిపడి, తీవ్ర ప్రమాదానికి గురవుతూ పట్టణ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంలో ఈ ట్రాఫిక్ మరింత పెరగనుందని, తక్షణం ఈ రోడ్డు నిర్మాణానికి తగిన నిధులను మంజూరు చేసి, గుత్తేదారు ద్వారా త్వరగా ఈ పనులను ముగించాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్పిఎస్ నాయకులు నాగేళ్ల యాదయ్య, ఉయ్యాల లింగస్వామి, బర్రె సంజీవ, జిట్ట వెంకన్న, చిత్రగంటి నవీన్, పురం రాంబాబు, గడ్డం రాములు, గాద శ్రీహరి, బైరు వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 29

లారీ ఓనర్లను కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అసెంబ్లీలో తమ సమస్యను వినిపించిన నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు



నార్కెట్పల్లి మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సోమ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 15 సంవత్సరాల నిండిన లారీలకు రూ.1000ల రుసుముతో ఫిట్నెస్ రెన్యూవల్ చేసేవారు,ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆ రుసుమును ఒకేసారి సుమారు రూ.30000ల వరకు పెంచడంతో లారీ ఓనర్లు తీవ్ర నష్టాల పాలవుతున్నారు.ఈ విషయం ప్రభుత్వం ఆలోచించి గతం లాగే వెయ్యి రూపాయలతో ఫిట్నెస్ను రినివల్ చేయాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం తెలంగాణ శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. దాంతో లారీ ఓనర్ల సమస్యలు అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే వేముల వీరేశానికి నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గడిచిన 30 సంవత్సరాల లో ఏ ఎమ్మెల్యే కూడా మా సమస్యలు తెలుసుకుని అసెంబ్లీలో మాట్లాడలేదని,మా కోసం మాట్లాడిన ఎమ్మెల్యే గారికి మా లారీ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని నార్కట్ పల్లి లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా

**చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని పదో వార్డుకు చెందిన గుంటోజు వెంకటేశ్వర చారి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆయన కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ నాయకుడు బొబ్బల శివశంకర్ రెడ్డి పరామర్శించి, 50 కిలోల బియ్యం బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆగు అశోక్ యాదవ్, బొలుగూరి సైదులు, జిట్టా శేఖర్, కూనూరు శంకర్ గౌడ్, గుంటోజు యాదగిరి, బ్రహ్మచారి, రాజు చారి, శ్రీనివాసచారి ,జానా చారి తదితరులున్నారు.






## పత్తి రైతుల సమస్యలను పరిశీలించాలి


చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త



పత్తి కొనుగోలు విషయంలో రైతుల ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కృష్ణా కాటన్ మిల్లు వద్ద సిసిఐ కొనుగోలు కేంద్రం ముందు రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. పత్తి కొనుగోలు చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసిన రైతులు, సిసిఐ కొనుగోలు కేంద్రం వద్ద చెక్ చేస్తే తక్కువ క్వింటాళ్లు కంప్యూటర్ ఆన్ లైన్లో చూపటం రైతులకు ఆందోళనలు చేపట్టారు. ఆన్ లైన్లో ఉన్న పత్తి మాత్రమే కొనుగోలు చేస్తమనే అధికారుల మాటలు తెలిసి, జిల్లాలో ఏ కొనుగోలు కేంద్రం వద్ద ఆన్ లైన్ బుకింగ్ లో తేడా లేనప్పుడు ఇక్కడ ఎందుకు అంత వ్యత్యాసం వస్తుందో చెక్ చేయాలని కోరారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల మహబూబ్ నగర్ బ్రాంచ్ మేనేజర్ మున్షీ తో ఫోన్ ద్వారా మాట్లాడగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, రైతు సంఘం నాయకులు ఐతరాజు నర్సింహ, పామనుగుళ్ళ ధశరథ, ధర్మారెడ్డి,నీల యాదగిరి, మెట్టు దుర్గయ్య, గోసుకొండ రాములమ్మ, అరుణ, నర్సింహ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్‌లో అంగన్‌వాడీ పాటకు ప్రశంస

చిట్యాల రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :



ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2025లో భాగంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ అక్కేనపల్లి ఇందిర రూపొందించిన వీడియో సాంగ్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. అంగన్‌వాడీ పిల్లల పౌష్టికాహారం, వారి ఎదుగుదలలో ప్రభుత్వ పథకాల పాత్రను చాటి చెప్పేలా ఇందిర స్వయంగా రాసి పాడిన ఈ పాటకు, ఆమె భర్త అక్కేనపల్లి భీష్మచారి దర్శకత్వం వహించారు. వీడియోలో అంగన్‌వాడీ టీచర్ అరుణతో పాటు చిన్నారులు నటించగా, డీఓపీ శివ సినిమాటోగ్రఫీ అందించారు. సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక ఇందిర భీష్మచారి దంపతులకు ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నటుడు తనికెళ్ళ భరణి, గాయని మంగ్లీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వట్టిమర్తి గ్రామ ప్రజలు, నాయకులు, ఐసీడీఎస్ శాఖ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సోమవారం ఉదయం 5 గంటలకే జిజిహెచ్ కు చేరుకున్న కలెక్టర్**

**ఏలాంటి ఆశ్రయం లేని వారు నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి**



**నల్గొండ టౌన్ డిసెంబర్ 29, ప్రభాతవార్త:** నిరాశ్రయులు, బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ లపై పడుకునేవారు చలి తీవ్రతకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. నల్గొండ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిరాశ్రయులకు ఏర్పాటు చేసిన వసతి , డార్మెటరీలు, మంచాలు, దుప్పట్లు తదితర సౌకర్యాలను ఆమె సోమవారం పరిశీలించారు. అంతేకాక నిరాశ్రయుల వసతి కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. నల్గొండ పట్టణంలో అనేకమంది నిరాశ్రయులు, బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ పై పడుకునేవారు ఉన్నారని, ప్రస్తుతం చలికాలం కారణంగా చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వీరందరూ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని,ఇందుకు గాను అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ని, మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. గడిచిన రెండు, మూడేళ్ల నుండి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిరాశ్రయుల వసతి గృహన్ని నిర్వహించడం జరుగుతున్నదని, దీన్ని వినియోగించుకునాలనుకునేవారు ఆధార్ కార్డు, చిరునామా, ఫోన్ నంబర్ సమర్పిస్తే చేయాలన్నారు. ప్రస్తుతం నిరాశ్రయుల వసతి కేంద్రంలో 17 మంది ఉన్నారని, 60 మందికి వసతి కల్పించేందుకు ఇక్కడ అవకాశం ఉందని, మహిళలు, పురుషులకు వేరువేరుగా డార్మెటరీలతో పాటు, టాయిలెట్ సౌకర్యం ఉన్నాయని తెలిపారు. ఎలాంటి ఆధారం లేని వారు, ఆశ్రయం లేనివారు, వివిధ కారణాలవల్ల ఇంటి నుండి బయటకు వచ్చిన నిరాశ్రయులు ఈ నిరాశ్రయుల వసతి కేంద్రంలో ఉండవచ్చని, జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రం పూర్తి భద్రతతో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాజువాలిటీతో పాటు, ఆసుపత్రికి క్యాంటీన్, నిర్మాణంలో ఉన్న పీజీ హాస్టల్ ను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు అన్ని పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, స్టోర్ రూమ్ కు ఉపయోగిస్తున్న గదులు సద్వినియోగం చేసుకోవాలని, మున్సిపల్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్జీ కళాశాల వద్ద ఉన్న వీధి వ్యాపారుల షెలెటర్లలో రెండింటిలో ర్యాకులు ఏర్పాటు చేసి వినియోగించని దుస్తులు, చెప్పులు, బూట్ల వంటివి అవసరమైన వారు వినియోగించుకునేందుకు ఒక కేంద్రం ఏర్పాటు చేయాలని ఆర్డీవో తో పాటు, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎవరైనా వినియోగించని దుస్తులు అలాగే దాతల ద్వారా సమర్పించే దుస్తులను ఏర్పాటు చేయాలని, అవి అవసరం ఉన్నవారు తీసుకునే విధంగా వారి ఫోన్ నెంబర్, ఆధార్ ఆధారంగా వారికి ఇచ్చే విధంగా చూడాలని చెప్పారు. ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, జిజిహెచ్ డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ నగేష్, తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**ఫ్లైఓవర్ వద్ద రోడ్డును పరిశీలించి,**

**అధికారులకు సూచనలు చేసిన ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**చిట్యాల రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** రానున్న సంక్రాంతి పండుగలో జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, చిట్యాల నుంచి పెద్దకాపర్తి పరిధిలో కొనసాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం చిట్యాల, పెద్దకాపర్తిలో జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి, పనుల పురోగతి, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, వాహనాల రాకపోకలను తనిఖీ చేశారు. పండుగ రోజుల్లో ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజల భద్రత కోసం ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఫ్లైఓవర్ పనుల కారణంగా సర్వీస్ రోడ్లపై ట్రాఫిక్ మళ్లించడంతో కొన్ని ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతినిపోతున్నాయని గుర్తించిన ఎస్పీ తాత్కాలిక మరమ్మ తులు, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులు, డైవర్షన్ మార్గాల స్పష్టమైన సూచనలు, రాత్రి వేళల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.



ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని చెప్పారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా, సంబంధిత రోడ్డు నిర్మాణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ కైగూరి నాగరాజు, ఎస్ఐ మామిడి రవికుమార్, రోడ్డు నిర్మాణ శాఖ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చైనీస్ మాంజ వినియోగం, విక్రయంపై సంపూర్ణ నిషేధం

**విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు**

**జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**



**నల్లగొండ. ప్రభాత వార్త. ప్రతినిధి. డిశంబర్29** జిల్లాలో చైనీస్ మాంజ (నైలాన్/ప్లాస్టిక్ పూతతో తయారు చేసిన ప్రమాదకర మాంజ) వినియోగం, నిల్వ మరియు విక్రయాలపై పూర్తిస్థాయి నిషేధం అమలులో ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు. ఈ నిషేధాన్ని ఉల్లంఘించే వ్యాపారులపై ఎలాంటి సడలింపు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.చైనీస్ మాంజ కారణంగా చిన్నపిల్లలు, యువకులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా మెడ, ముఖం, చేతులకు ప్రాణాంతక గాయాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా పక్షులు, విద్యుత్ తీగలు, ప్రజా ఆస్తులకు కూడా భారీ నష్టం జరుగుతోందన్నారు.చైనీస్ మాంజ విక్రయాలు పూర్తిగా అరికట్టేందుకు జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి, దుకాణాలు, గోదాములు, తాత్కాలిక స్టాళ్లు, రహస్య నిల్వలు మరియు ఆన్‌లైన్ విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.తనిఖీల్లో చైనీస్ మాంజ విక్రయాలు లేదా నిల్వలు బయటపడితే మాంజను వెంటనే స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే అరెస్టులు కూడా చేస్తామని హెచ్చరించారు. అలాగే నిషేధాన్ని ఉల్లంఘించిన వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయించడంతో పాటు, దుకాణాలు మరియు గోదాములను సీజ్ చేయడానికి రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో సమన్వయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చిన్నపిల్లలకు చైనీస్ మాంజ అందించినా, బహిరంగ ప్రదేశాల్లో చట్ట విరుద్ధంగా మాంజ ఎగరేసినా లేదా ప్రమాదాలకు కారణమైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. చైనీస్ మాంజ విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్కడైనా తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖకు ప్రధాన లక్ష్యమని, చైనీస్ మాంజ విషయంలో చట్టం అమలు ఖచ్చితమని, ఎలాంటి మినహాయింపులు ఉండవని జిల్లా ఎస్పీ తేల్చిచెప్పారు.




# ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందడంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లా అధికారులు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 29** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరం లో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ బ్యాంకులలో ప్రజలు ,ప్రభుత్వ శాఖలు నిర్వహించని బ్యాంక్ అకౌంట్లలో సుమారు 66 కోట్ల రూపాయలు ఉన్నాయని, అందులో ప్రభుత్వ శాఖలకు సంబంధించి 20 కోట్ల రూపాయలు ఉండగా, తక్కినవి ప్రజలకు సంబంధించిన వినియోగించని ,మరిచిపోయిన ఖాతాలు ఉన్నాయని ,వాటిని సాధ్యమైనంత త్వరగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు.యూరియా పంపిణీకీ సంబంధించి ఎక్కడ వివాదాలు రాకుండా మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు .యూరియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పత్తి కొనుగోలుకై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని, ఎక్కడైనా సమస్య వస్తే అవసరమైన చోట రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. త్వరలోనే జిల్లాకు రవాణా కమిషనర్ రానున్నారని, ఈ సందర్భంగా జిల్లాలో చిట్యాల అండర్ పాస్,రహదారుల పై ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితరు అంశాలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలైన దేవరకొండ, పెద్దవూర ప్రాంతాలలో అన్ని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో ఈసీఐఎల్ సహకారంతో ఏర్పాటు చేయనున్న అల్ట్రా సౌండ్ మిషన్లు, ఇటీవల దివ్యాంగులకు పంపిణీ చేసిన ట్రై సైకిల్స్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాగా ఈ సోమవారం మొత్తం( 97) ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (46) రెవెన్యూ శాఖకు సంబంధించి (51) ఫిర్యాదులు వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .

# ఆధార్ సెంటర్ ను ప్రారంభించిన సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి, 29 డిసెంబర్ ప్రభాతవార్త:** గుడిపల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ను గుడిపల్లి నూతన సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం నాడు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అన్ని సేవలను అందు బాటులోకి తేవడానికి కృషి చేస్తానని అన్నారు, ఆధార్ సెంటర్ ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సముద్రాల శ్రీనయ్య, ఎంపీ ఓ నవీన్ , ఉప సర్పంచ్ ఆర్వేపల్లి శ్రీనయ్య , వార్డు సభ్యులు యర్ర వంశీ, కత్తుల రమేష్, యర్ర రామలింగం, బోడ నాగరాజు, వడ్లపల్లి శ్రీనివాస్ , పోచంరెడ్డి వెంకట్ రెడ్డి యర్ర అరుణ్ కుమార్ యర్ర సైదులు జగదీష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంది

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార తదితర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, కార్యచరణ ప్రణాళిక ప్రకారం రైతులకు ప్రణాళికాబద్ధంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రత్యేకంగా యూరియా యాప్ ను రూపొందించిందని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి, నల్గొండ, జనగామ, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తొలిదశలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. యాప్ అమలుపై జిల్లాల కలెక్టర్లు, అధికారుల నుండి వివరాలు తెలుసుకుని, రైతుల అభిప్రాయాలను సేకరించాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీడ, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీపై ప్రత్యేక అధికారులను నియమించి, సరఫరాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేసినట్లు, జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించి, యూరియా తప్పు దారి పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకంలో నమోదైన భూవిస్తీర్ణం ఆధారంగా అవసరమైన యూరియానే రైతులకు అందించాలని, అవసరానికి మించి పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. యూరియా యాప్ ద్వారా ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ విధానంలో కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రంలో కనీసం మూడు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా బుకింగ్ మొబైల్ యాప్‌ను 10 రోజులలో అమలు చేయనున్నట్లు తెలిపారు. యాప్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను ప్రతి పంపిణీ కేంద్రంలో ప్రదర్శించాలి అని ఆదేశించారు. యూరియా కొరకు వచ్చిన ఏ రైతు కూడా తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని, రోజువారీగా పంపిణీ వివరాలు మరియు మిగిలిన నిల్వలపై పూర్తి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, నీలిమ, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావుతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 24 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచిం చారు. అలాగే స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చూపాలన్నారు. ఈ ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 16, జిల్లా పంచాయతీకి 3, విద్యాశాఖకు 2, మున్సిపాలిటీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ,ఎంప్లాయిమెంట్ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున వచ్చాయని అధికారులు వివరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలకు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండల తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. భూభారతిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సంబంధిత మాడ్యూల్స్‌లో పరిశీలించి, భూములకు సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయిలో పక్కా పరిశీలన జరిపి అర్హులుగా నిర్ధారణైన వారి దరఖాస్తులను ఆమోదించాలని సూచించారు. ఒకవేళ దరఖాస్తులను తిరస్కరించాల్సి వస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని, అవి భూభారతి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు తమ మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గురుకులాలు, వివిధ సొసైటీల ఆధ్వర్యంలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో బ్యాక్‌లాగ్, కొత్త అడ్మిషన్లకు సంబంధించిన అర్హత పరీక్ష పోస్టర్‌ను జిల్లా కలెక్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో యూరియా ఎరువుల కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వల్లో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ రోజు వరకు 6,191 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు 15,611 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న నిల్వలు సాగుకు పూర్తిగా సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని యూరియా సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి యూరియా సేల్ కౌంటర్ వద్ద షామియానా, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 6.00 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. యూరియా పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీపంలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులను కోరారు.

భువనగిరి వార్త

# గురుకుల సీఈటీ 2026-27 పోస్టర్ ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల కోసం విడుదల చేసిన గురుకుల సీఈటీ నోటిఫికేషన్ పోస్టర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గురుకులాల సమన్వయ అధికారి పోతంశెట్టి సుధాకర్ పాల్గొన్నారు. కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ వివరాలు 5వ తరగతి అలాగే 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం అన్ని గురుకులాలకు కలిపి కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ నెల 12వ తేదీ నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు రూ.100 ఫీజుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సెట్ కన్వీనర్, ఎస్సీ గురుకులాల కార్యదర్శి కృష్ణ ఆదిత్య సూచించారు.వచ్చే ఏడాది ఫిబ్రవరి 22న ఎంపిక చేసిన జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్లికేషన్ నిబంధనలు ఒక ఫోన్ నంబర్‌తో ఒక్క అప్లికేషన్‌కే అవకాశం అప్లికేషన్‌లో అభ్యర్థి ఫోటోకు బదులుగా ఇతరుల ఫోటో అప్‌లోడ్ చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరి కఅడ్మిషన్ల ఎంపికలో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా తీసుకుంటామని స్పష్టం చేశారు. 83 ఎస్టీ గురుకుల పాఠశాలల్లో 6,640 సీట్లు, 294 బీసీ గురుకులాల పాఠశాలల్లో 28,680 సీట్లు, 235 ఎస్సీ గురుకులాలపాఠశాలల్లో18,700 సీట్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో మొత్తం సుమారు 55 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.గత ఏడాది 1.60 లక్షల అప్లికేషన్లు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఉచిత విద్య, వసతి, భోజనం, డైట్, కాస్మోటిక్ ఛార్జీలతో పాటు 90 శాతం పైగా ఫలితాలు నమోదవుతుండటంతో గురుకులాలపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి భారీ డిమాండ్ కొనసాగుతోంది.అలాగే ఎంసెట్, క్యాట్, ఐసెట్, ఐఐటీ జేఈఈ వంటి పోటీ పరీక్షలకు ప్రైవేట్ కాలేజీలకు ధీటుగా శిక్షణ అందించడంతో గురుకులాలపై మరింత విశ్వాసం పెరుగుతోందని అధికారులు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ధైద రవీందర్

**రామన్నపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బాక మాజీ సర్పంచి గుండాల నరసింహ గౌడ్ మాతృమూర్తి అయిన అండాలు మృతి చెందడంతో సోమవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాదిత కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇట్టే ఇంద్రారెడ్డి, గట్టు యాదయ్య ,గుండాల సతీష్, గుండాల రమేష్, ఉపసర్పంచ్ కోయగూర శ్రీను, యూత్ అధ్యక్షులు మేడి సంతోష్, వార్డు సభ్యులు యాదమ్మ, గట్టు నరేందర్ ,కిరణ్ ,అశోక్ ,రామ్ వెంకటేష్, అత్తిరెడ్డి, శ్రీను, కృష్ణ, శాంతి తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## బేకరీలు, హోటళ్లలో కల్తీలకు పాల్పడితే కఠిన చర్యలు

### డి.ఎస్.పి రాజశేఖర్ రాజు




**మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త** న్యూ ఇయర్ వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు కోరారు. అన్నారు. సోమవారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....నిబంధనలకు లోబడి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినా, ప్రజలకు వారి ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినా యజమానులు, నిర్వాహకులు కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. డివిజన్ పరిధిలోని హోటళ్లు, బేకరీల యజమానులు డిసెంబర్ 31 వ తేదీ రాత్రి 11 గంటలలోపు తమ విక్రయాలు జరుపుకోవాలన్నారు. ఆహారపదార్థాల తయారీ లో కల్తీలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగించడం, ఇతర ప్రాంతాల మద్యం అమ్మకం, సరఫరా చేయకూడదన్నారు. డీజే సౌండ్ నిషేధించినందున ముందస్తు అనుమతి తో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు కోవచ్చు అన్నారు. మహిళలు, యువతుల పట్ల అసభ్య ప్రవర్తన వేధింపులకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. సైలెన్సర్ లేని వాహనాలు నడిపి శబ్ద కాలుష్యానికి పాల్పడొద్దని జనావాసాల నడుమ బాణాసంచా కాల్చరాదని సూచించారు. పోలీసు సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిస్తారని, పోలీస్ వారి నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ నాగభూషణం, రూరల్ సీఐ పీ ఎన్ డీ ప్రసాద్, ఎస్సై రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాగ్యా నాయక్ స్ఫూర్తితో పనిచేయాలి

### ఎమ్మెల్సీ శంకర్ నాయక్.



**మిర్యాలగూడ, డిసెంబర్ 29. ప్రభాతవార్త:.** దేవరకొండ మాజీ ఎమ్మెల్యే దీరావత్ రాగ్యా నాయక్ స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం రాజ్యా నాయక్ 24వ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం బస్టాండ్ సమీపంలోని రాగ్యా నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు కృషి చేసిన మహనీయుడని ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాగ్యనాయక్ సతీమణి మాజీ ఎమ్మెల్సీ ధీరావత్ భారతి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పేదల కోసం తమ జీవితాన్ని అర్పించిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య, చిలుకూరి బాలు, పొది ల శ్రీనివాస్, నందిని రవితేజ, ముదిరెడ్డి నర్సిరెడ్డి, బెజ్జం సాయి, కోడి రెక్క శౌరి, మాలోతు దశరథ నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుబాలాజీ నాయక్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కంచు గట్ల లింగయ్య యాదవ్, బొంగరాల కిరణ్ తదితరులు ఉన్నారు

# సమిష్టి కృషితోనే యూనియన్ బలోపేతం

## సమస్యల పరిష్కారంతో పాటు వృత్తిలో రాణించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు



**మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త** రియల్ ఎస్టేట్ లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి, వృత్తిలో రాణించేందుకు మీడియేటర్ మిత్రులందరూ సమిష్టి కృషితో యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో 2026 అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ స్టేట్ కార్యదర్శి వనజ, రాష్ట్ర నాయకులు పులి లీల, కృష్ణారావు, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, ప్రణీత్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి నరసయ్య, ఉపాధ్యక్షుడు నీలం ఆంజనేయులు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రగతి మార్గంలో నడిపేందుకు ఏజెంట్ వ్యవస్థ కీలకమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై దృష్టి సారించి అన్ని పర్మిషన్లు పొందిన వెంచర్లలో ప్లాట్లను విక్రయిస్తూ ఏజెంట్లు అందరూ సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ డివిజన్ సలహాదారు దాసరాజు జయరాజు, నాయకులు లావూరి దేశ్ రామ్ నాయక్, కొత్త ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోగుల యాదయ్య, కార్యదర్శి పులి శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు, కొండేటి శ్రీను, పార్థసారథి, ఎస్కే అబ్దుల్లా, సహాయ కార్యదర్శులు, గుండా వెంకటేష్, ఎస్ కే సయ్యద్ అలీ, రాము, దైద బిక్షం, కార్యవర్గ సభ్యులు, ఎండి హాజీబాబు, హనుమాన్ నాయక్, ఎండి, ముజీబ్, దాస్యం యాదగిరి, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

### బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 18న ఖమ్మంలో నిర్వహించతలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం దామరచర్ల మండలం నర్సాపురం గ్రామంలో నిర్వహించిన సిపిఐ శత జయంతి వేడుకల్లో రైతు సంఘం ఉపాధ్యక్షులు జిల్లా కనకయ్యతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సిపిఐ రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. 1925 డిసెంబర్ 26 కాన్పూర్ నగరంలో నలుగురు వ్యక్తుల్లో ముఖ్యులైన ఎం ఎం రాయి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. ఆనాడు బ్రిటీష్ వారు నుండి మన దేశం విముక్తి కొరకు రాజీ లేని పోరాటాలు చేసిందని నాడు పార్టీపై నిషేధం విధించారని అన్నారు. అయినప్పటికీ కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులు దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బిల్లా కనకయ్య, దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, ధనావత్ శాంత, జమ్ముల కోటయ్య, శేషయ్య,లక్ష్మీ నరసింహా రెడ్డి, రమేష్ నాయక్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



# ఉచిత మెగా హెల్త్ క్యాంపు

**మాడుగులపల్లి, డిసెంబర్ 29 ప్రభాత వార్త**



మండలంలోని ధర్మా పురం గ్రామంలో, ఈ నెల 30 తారీఖున మథర్ థెరిస్సా ఏడ్యుకేషనల్ సొసైటీ, దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యా సంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో, ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను ప్రముఖ వైద్యులచే నిర్వహిస్తున్నందున మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగించు కోవాలని, విద్యా సంస్థల చైర్మన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మండల ప్రజలను కోరారు.

# మండల విద్యాధికారి కి ఘన సన్మానం

**మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త**



దామరచర్ల మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేతావత్ సైదానాయక్ ను సోమవారం తెలుగు పాఠశాల సముదాయ భాషోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ భాషోపాధ్యాయులు రామావత్ లాలు, గుడిపాటి కోటయ్య యాదవ్, ధనావత్ సీతారాములు మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ఉన్న సైదా నాయక్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ తెలుగు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు భాషా బోధనలో మెలకువలను నేర్పించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు జయరాజు, జానయ్య, భగవాన్, శ్రీనివాస్, కోట నాయక్, మక్బా, రాజశేఖర్ రాము, మంగమ్మ నాగమణి, జ్యోతి, జయమ్మ, రాధ, విజయ,పద్మ, లక్ష్మీబాయి రత్నప్రభ, నరసింహా నీల్యా తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు ఉచిత నట్టల మందు పంపిణీ

**గుండాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలోని కొమ్మయిపల్లి, పెద్ద పడిశాల గ్రామాలలో పశు వైద్య , పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును ఉచితంగా త్రాగించే కార్యక్రమం నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 6,892 జీవాలకు నట్టల మందు అందజేయడం జరిగిందన్నారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు గొర్రెలు, మేకల పెంపకదారులకు ఆర్థిక భద్రత కలగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తాండ్ర నారాయణ స్వామి, రణమల్ల అనిత శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచులు దాసగాని కొమురయ్య, మట్టాగజం మల్లేష్, వీఏ రాజు, గోపాల మిత్రులు వంగూరి గోవింద్ సాయిని నరేష్, కాదరి శ్రీను, గొర్ల కాపరులు పాల్గొన్నారు.ప్రభుత్వం చేవడుతున్న పశు సంక్షేమ కార్యక్రమాలను పశుపాలకులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ యాకుబ్ సూచించారు.

# రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### నేరేడుచర్ల తాసిల్దారు కు వినతి పత్రం



**నేరేడుచర్ల డిసెంబర్ 29 ప్రభాతవార్త** రానున్నస్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు , సోమవారం ఆయన నేరేడు చర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రాలు అందజేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో 42 బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని ఇట్టి విషయాన్ని బీసీ లందరూ గమనించి రాబోయే రోజుల్లో జరగనున్న అన్ని ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు, బిఆర్ఎస్ పార్టీ కూడా అధికారంలో ఉన్నంతసేపు బీసీలకు చేయాల్సిన ద్రోహం చేసి ఇప్పుడు బీసీల పట్ల అవాజ్యమైన ప్రేమ కురిపిస్తున్నారని ఇదంతా బీసీలు గమనిస్తూనే ఉన్నారని అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల పాటు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ జ్యోతిరావు పూలే వర్ధంతి , జయంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి కనీసం పూలమాల కూడా వేయలేదని అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయలేకపోయారని, బిసి ఎమ్మెల్యేలకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని ఇప్పుడు బీసీల పట్ల వల్ల మాలిన ప్రేమ కురిపిస్తున్నారని ఆరోపించారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు కొరకు ఆర్డినెన్స్ జారీ చేసిందని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపాలని అందుకు రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా నిలబడి రిజర్వేషన్ సాధించుకోవాలని ఆయన కోరారుఈ ధర్నా కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు వరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిరి శ్రీనివాస గౌడ్ ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్ రైతు సంఘం నాయకుడు బండి చంద్రయ్య నరేష్ రవీందర్ పాల్గొన్నారు

# రాష్ట్రంలో పెన్షనర్ల హెల్త్ కార్డులు చెల్లుబాటు కావడం లేదు

### హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పెన్షనర్ల హెల్త్ కార్డులు పనిచేయక రిటైర్ అయిన ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా రని అందుకు రాష్ట్ర ప్రభు త్వ నిర్లక్ష్యమే కారణమని సూర్యాపేట జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు రాంబా బు, దండ శ్యాంసుందర్ రెడ్డిలు తీవ్రంగా ధ్వజమె త్తారు. సోమవారం హుజూర్ నగర్ పెన్షనర్ల కార్యా లయంలో పలువురు పెన్షనర్ల జన్మదిన వేడుకలు, పెన్షనర్స్ డే సంయుక్తం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సమావేశానికి సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎం ఎస్ ఎన్ రాజు అధ్యక్షత వహించగా సమావేశంలో వారు మాట్లాడుతూ హెల్త్ కార్డు లు చెల్లకపోవటం వల్ల అనేకమంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మెరుగైన వైద్యసేవలు అందక ప్రాణాలు పోతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబర్ నెలలో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేందుకు విధివిధానా లు రూపొందిస్తామని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చి నిలబెట్టుకోలేకపో యారని విమర్శించారు. ఈ విషయంలో సీఎస్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రస్థాయి లో చేపట్టిన పెన్షనర్ల ధర్నా పెన్షనర్ల సంఘాలు విరమిం చుకోవడం జరిగిందన్నారు. హెల్త్ కార్డుల కోసం రాష్ట్ర పెన్షనర్ల సంఘం నిర్మాణా త్మక పోరాటం చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్న ట్లు తెలిపారు. రిటైర్ అయిన ఉద్యోగుల పెండిం గ్ బకాయిలు ఏండ్లు గడుస్తున్న రాకపోవటంతో తీవ్ర ఆందోళనలో ఉన్నార ని తెలిపారు. 5 డి ఏ లు పెండింగ్లో ఉంచటం, పిఆర్సి అమలు చేయకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం గా పేర్కొన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో 102 సంఘాలు హెల్త్ కార్డుల చెల్లుబాటు కోసం ఐక్య ఉద్యమాలు చేపడుతు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 10 మంది రిటైర్డ్ ఉద్యోగుల జన్మదినం సందర్భంగా శాలువాలు, మెమెంటోల తో సత్కరించా రు. సమావేశంలో పెన్షనర్ల సంఘం నాయకులు కొప్పు ల వీరారెడ్డి, ధర్మూరి వెంకటే శ్వర్లు, పారుపల్లి చంద్రశేఖ ర్, కలిమెల లక్ష్మయ్య, చె న్న సైదులు, కెవిఎన్ మూ ర్తి, దేవన్న, కోటయ్య, ఎల్ సత్య నారాయణ, జక్కుల వెంకటేశ్వర్లు, పురుషోత్తం, విద్యాసాగర్, రామలక్ష్మి, ఇందిరాల వెంకటేశ్వర్లు, ఎల్ సత్యనారాయణ, ఎల్ వెంకటేశ్వర్లు, మోహన్ రా వు తదితరులు పాల్గొన్నా రు.

# పగిలిన మిషన్ భగీరథ పైపులైన్

### త్రాగునీటి కి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 29, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని టీచర్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ కు రంధ్రాలు పడి పెద్ద ఎత్తున త్రాగునీరు లీక్ అయ్యి నీరు వృథా అవుతుంది. దీనివల్ల నివాస గృహాలకు త్రాగునీరు అందక కాలనీ వాసులు పలు ఇబ్బందులు పడు తున్నారు ఈ విషయాన్ని మిషన్ భగీరథ మున్సిపల్ అధికారులు పట్టించు కున్న దాఖల లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు పైపుల ద్వారా లీకేజీ వల్ల ఆ ప్రాంతంలో మంచినీరు సరిపోక పోవడంతో పాటు రహదారి మొత్తం బురదమయంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగం గా లీకేజీ కనపడుతున్నప్పటికీ సంబంధిత సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాద ని వెంటనే మిషన్ భగీరథ మునిసిపల్ సిబ్బంది ఇప్పటికైనా స్పందించి పైపును బాగు చేసి నీటి సమస్యను తీర్చాలని పలువురు కోరుతు న్నారు.

# మట్టపల్లిలో ఘనంగా ప్రారంభమైన ముక్కోటి ఏకాదశి వేడుకలు

### మఠంపల్లి. డిసెంబర్ 29 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి సాయంత్రం ఐదు గంటలకు మంగళ వాయిద్యం వేదమంత్ర పఠనంతో అర్చకులు ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు ఏడు గంటలకు శ్రీముడుంబై శ్రీనివాస్ ఆచార్యులు మనోహర్ గార్లచే శాస్త్రీయ సంగీత కచేరి తాడేపల్లిగూడెం కు చెందిన టీవీ కళాకారిణి కె శారద వారిచే సీతా కళ్యాణం హరికథ కార్యక్రమం రామతీర్థం సేవాశ్రమం పిడుగురాళ్ల వారిచే శ్రీ లక్ష్మీనరసింహా నామ సంకీర్తనము తో పాటు ఆలయ ప్రాంగణంలో భక్తి విభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు ఆలయ పాలకవర్గం వారు మంగళవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్న సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి గురువారం సాయంత్రానికి ఆలయానికి భక్తులు భారీగా చేరుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలకవర్గం వారు ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్ ల ఏర్పాటు మంచినీటి సౌకర్యం అల్పాహారం ఏర్పాటు చేశారు హుజూర్నగర్ సిఐ జి చరమందరాజు మఠంపల్లి ఎస్సై బాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు



## హుజూర్ నగర్ వార్త

# ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన శ్రీ కోదండ రామాలయం

### నేరేడుచర్ల డిసెంబర్ 29 ప్రభాతవార్త



ఈనెల 30న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకునేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబయింది, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 30 న ఉదయం4:30 స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా దేవస్థానం చుట్టూప్రదక్షిణలు చేసి ముఖ మండపంలో ఉత్సవమూర్తులకు ఉత్తరద్వారం వైపుగా విశేషాలంకరణలో స్వామివారి దర్శనాన్ని భక్తులకు కల్పించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నీరాజన మంత్రపుష్ప తీర్థ ప్రసాదవినియోగంచేయనున్నారు, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ కోరారు

# ఘనంగా దశావతారములకు అర్చనలు, ఆరాధనలు

### మేళ్ళచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగరాకాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ 14వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీవేంకటేశ్వర, లక్ష్మీనర్సింహ, లక్ష్మినారాయణ, సత్యదేవ, శ్రీరామ, శ్రీకృష్ణ, మత్స్యావతార, కూర్మావతార, కల్కిఅవతార, శ్రీమహా విష్ణువు దశావతారములకు ప్రత్యేక అర్చనలు, ఆరాధనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 14వ పాశురగానం, పఠనం, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నరగిరిధారి రాఘవా చార్యులు, నరసింహా చార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తి శర్మ, మృత్యుం జయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, యాత వాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేపలమాధారంలో పైపులైన్లకు అక్రమ మోటర్లు

### నీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు

**మేళ్ళచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త** మండలంలోని వేపలమాధారం గ్రామములో పురవీధులలో గల నీటి సరఫరా పైపులైన్లకు చాలామంది ఆర్థికశక్తి ఉన్నవారు అక్రమమంగా మోటర్లు ఏర్పాటు చేసారు. ఈ అక్రమ మోటార్ల వల్ల వందలాది పేద కుటుంబాలకు ప్రతినిత్యం నీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఉదయం కాలకృత్యాలకు కూడా నీరులేక తీవ్ర ఆసౌకర్యమునకు గురియగుచున్నారు. ఈ సమస్యపై గ్రామపంచాయితీ కార్యదర్శిని వివరణకోరగా అక్రమ మోటర్లు అన్ని తొలగించి అన్ని కుటుంబాలకు, అందరి ఇండ్లకు ప్రతినిత్యం నీరు అందే ఏర్పాటు చేస్తామని అన్నారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే డిమాండ్ అభినందనీయం

**ఆలేరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన డిమాండ్ అభినందనీయమని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి ప్రభుత్వం తక్షణమే అధికారిక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



అధికారిక గెజిట్ నోటిఫికేషన్ వెలువడే వరకు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆలేరు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయించాల్సిందిగా ఈ సమావేశం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కోకన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, కేమిడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, ఎలుకల వెంకటేష్, ఎండి సలీం, సముద్రాల సత్యం, కమిటికార్ అశోక్, బేతి కృష్ణ, హరి, ఇక్కడి శ్రీనివాస్, వంపరు లక్ష్మీనారాయణ, మధు, పాసికంటి శ్రీనివాస్, రాచకొండ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అవసరం లేకున్నా సీసీ రోడ్లను పగలగొట్టారు

**.యాదగిరిగుట్ట, ,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్టలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు నాలుగు గంటల పాటు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం. రాష్ట్ర నలుమూలల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి నిత్యం వేల సంఖ్యలో ప్రజలు వస్తూ వెళ్తున్న పర్యటక కేంద్రం. ఈ ప్రాంతంలో సరైన డ్రైనేజీ, సీసీ రోడ్డు లేక ఇండ్ల మధ్యన మురికి కుంటల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కడ చూసినా సమస్యలు చెత్తకుప్పల పేరుకపోయాయని వీటి పరిష్కారానికి, మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ శరణ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందుకోసం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా అద్దె ఇంట్లో కిరాయికుంటూ సొంత ఇల్లు లేక వందలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేసి పేద ప్రజలకు అందించాలన్నారు. పట్టణంలో చాలా సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలు, వైర్లు కిందకి సాగి వేలాడుతు,ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని



తక్షణమే ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సరైన డ్రైనేజీ అవుట్ లైన్ లేక ఇండ్ల మధ్యన మురికి చేరి కాలువలను తలపిస్తున్నాయని, ఖాళీ ప్రదేశాలలో పెద్ద కుప్పలుగా పేరుకుపోయాయని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన ఇష్టానుసారంగా సిసి రోడ్లు పగలగొట్టడం, రోడ్లపై అక్రమంగా నిర్మాణాలు చేశారని చాలా వీధులలో రాకపోకల ఆటంకం కలుగుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇండోర్ అవుట్ డోర్ గ్రౌండ్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. పునర్నిర్మాణంలో భాగంగా కోల్పోయిన వారికి నష్టపరిహారంగా ఇస్తున్న ప్లాట్లు ఇంకా ఇవ్వలేదని వారికి ప్లాట్లను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమృత్ పథకం కింద పట్టణంలో అవసరం లేకున్నా సిసి రోడ్లను పగలగొట్టి పైపులు వేశారని, కొన్నిచోట్ల పైపులైన్లు వేస్తామని రోడ్డు పగలగొట్టి ఆరు నెలలైనా పైపులైన్లు వేయలేదని సీసీ రోడ్డు పగలగొట్టిన ప్రదేశంలో తక్షణ ప్యాచ్ వర్క్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నెల తేదీ 26 శుక్రవారం నుండి 28 ఆదివారం వరకు మూడు రోజులపాటు పట్టణంలోని 12 వార్డులు పాదయాత్ర ద్వారా తిరిగి ప్రజలను నేరుగా కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాటాన్నిటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సుమారు 180 సమస్యలతో కూడుకున్నటువంటి వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కి అందజేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సిపిఐ ఇచ్చిన వినతిపత్రంలోని సమస్యలు అన్నిటిని 12 వార్డులు తిరుగుతూ సమస్యలను గుర్తించి పరిష్కారం చేస్తానని పై అధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బురి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ సహాయ కార్యదర్శి పేరుబోయిన బంగారి, కార్యవర్గ సభ్యులు ఆరె పుష్ప, గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్, మునుకుంట్ల నరసమ్మ, గుండు వెంకటేష్, ముక్కెర్ల పెంటయ్య పాకలపాటి రాజు, మద్దూరు భాగ్యమ్మ,అనంతుల నరసింహ, పబ్బాల స్వామి, కంబాల యాదగిరి, సత్తిబాబు, ఇస్తారీ, పొన్నాల రాములు, కంబాల వెంకటేష్, కళ్లెం సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నియమాలు ఉల్లంఘించినందుకు కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**ఆలేరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ నియమాలు ఉల్లంఘించినందుకు పార్టీ నుండి సస్పెన్షన్ చేసినట్లు టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి , ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రోజు వెంకటేశ్వరరాజు లు తెలిపారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన తీరుపల్లి నాగరాజు అనే వ్యక్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ధిక్కరించి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి ఎన్నికల్లో నిలబడినందుకు ఆయనను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్టానం తీర్మానం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ నియమాలు ఉల్లంఘించి, పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని వారు స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త పార్టీకి కట్టుబడి ఉండాలని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి ప్రతిపక్షాలకు కొమ్ముకాసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమేనని, పార్టీ కింద పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి చెందిన టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల పరిధి నాయకులు, మండల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు, విద్యార్థి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఆహ్వాన పత్రిక



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 29,ప్రభాతవార్త:**

పుణ్యక్షేత్రం అయిన యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు వైభవోపేతముగా వైకుంఠ ఏకాదశి మహోత్సవములు అలాగే అధ్యయనోత్సవములో భాగంగా తేదీ 30న వైకుంఠ ఏకాదశికి విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకోవలసిందిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి దేవస్థానం ఈఓ ఎస్ వెంకట్రావ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి ఆశీర్వదించారు.

## బీసీ కాలనీ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

**తుర్కపల్లి ,డిసెంబర్ 29 ప్రభాతవార్త**

తిరుమలపురం గ్రామంలోని బీసీ కాలనీ వద్ద బస్టాప్ ను ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తిరుమలాపురం గ్రామం లోని బీసీ కాలనీ వద్ద బస్ స్టాప్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే బస్టాప్ ను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంకెన రేణుక వెంకటేష్ యాదవ్, చాడ కరుణాకర్ రెడ్డి, తిగుళ్ల చైతన్య బాలకృష్ణ , సముద్రాల వెంకటేష్ పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట




## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త**

నట్టల నివారణ మందులను గొర్ల కాపర్లు చేసుకోవాలని సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్ల ,మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది శేఖర్, రైతులు గుంటిఐలయ్య, కొడపాక రాములు, పాల్గొన్నారు

## శ్రీనివాసపురం ప్రజాప్రతినిధులకు బీఆర్ఎస్ సన్మానం



**ఆలేరు, డిసెంబర్ 29,ప్రభాతవా ర్త**

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించరూ.. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఆలేరు మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు, ఉపసర్పంచ్ గడ్డం ఇస్తారి, వార్డు సభ్యులు చౌడబోయిన అంజనేయులు, పోతారం కనకయ్య, వడ్ల సోమయ్య, చౌడబోయిన పోశమణి, కొత్తపల్లి రేణుక, చౌడబోయిన అనిత, చౌడబోయిన లావణ్యలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా గంగుల శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ తరఫున గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్‌గా సంపత్

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 29,ప్రభాతవార్త :**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు హెచ్-143 యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్‌గా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కళ్లెం సంపత్ సాక్షి రిపోర్టర్ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి నియామక పత్రాన్ని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రెస్ ఆకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీసాగర్‌లు అందజేశారు. కో కన్వీనర్లుగా గడ్డమీది చంద్రం, చెరుకు మల్లేష్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కన్వీనర్ కళ్లెం సంపత్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన అల్లం నారాయణ, ఆస్కాని మారుతీ సాగర్, గుండు ముత్తయ్య, గొట్టిపర్తి భాస్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తానని వెల్లడించారు.

## రాఘవపురంలో గ్రామ సభ తీర్మానలు

**తిరుమలగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త.**

రాఘవపురం గ్రామసభ సర్పంచ్ చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు ఆ గ్రామానికి కావలసిన మోలిక వసతులను సభ్యుల ఏకగ్రీవం తీర్మానంతో సమావేశం నిర్వహించారు గ్రామంలో నిర్వహించవలసిన పనులు. మన



ఊరు మన బాధ్యత కావున గ్రామ పరిశుభ్రంగా ఉంచి ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉంచాలని తీర్మానించారు గ్రామంలో గుగులోతు హేమ ఇంటి దగ్గర నుండి గుగులోతు జ్యోతి ఇంటి వరకు కొత్త పైపు లైను సిసి రోడ్డు ఏర్పాటుకు తీర్మానం జేత్య తండాలో ధరావత్ శంకర్ ఇంటి నుండి రెడ్డి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్వాక కొరకు తీర్మానం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మాణం కొరకు తీర్మానం నల్లాల బోరు నుండి దొంగరి సోమయ్య ఇంటి వరకు పైప్ లైన్ ఏర్పాటు కొరకు తీర్మానంరాఘవపురం జేత్య తండాలో ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు అయినందున తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా మన ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని తీర్మానం చేశారు. గ్రామ సభలో సర్పంచ్ చిరంజీవి సెక్రటరీ సరిత గారు ఉప సర్పంచ్ మంజుల గారు వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## గ్రూప్ 2 బుక్క సారిక ను ఘనంగా సన్మానించిన బీసీ నాయకులు.

**తిరుమలగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త**

తిరుమలగిరి పట్టణంలో ప్రముఖ వ్యాపారి బుక్క లక్ష్మణ్ కుమార్తె బుక్క సారికా గ్రూప్ 2 లో మాత శిశు సంక్షేమ శాఖ లో ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం పొంది కొడకండ్ల మండలంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు, బుక్క



సారికా కు ఘనంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ చదువును ఇష్టపడి కష్టపడి చదివితే గొప్ప గొప్ప విజయాలతో పాటు, ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవోచ్చని అన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తే, పిల్లలు వారి యొక్క కష్టాన్ని అర్థం చేసుకొని తల్లిదండ్రుల కలలను నిజం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఉద్యోగం, రావడం వల్ల తల్లిదండ్రులకు, గురువులకు, బందువులకు, పట్టణానికి మంచి పేరు రావడం జరుగుతుంది అన్నారు. మన యొక్క తెలివితేటలను, జ్ఞానాన్ని ఉపయోగించి ఇంకా ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకొని సమాజానికి సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగట్టు మల్లయ్య, రామచంద్రన్ గౌడ్, గిలకత్తుల రాము గౌడ్, కందుకూరి ప్రవీణ్, ముద్దంగుల యాదగిరి, పోరెల్ల లక్ష్మయ్య, పులిమామిడి సోమయ్య, తుమ్మ చంద్రమోళి, సుంకర కిరణ్, కాసిం, విజయ్ కుమార్, ఉదయ్, దేవులపల్లి గణేష్, గూడూరు వెంకన్న, శీలం ఉపేందర్ గౌడ్, వంగరి సోమకృష్ణ, లక్ష్మణ్, శ్రీధర్, పొదిలా శ్రీరాములు పాల్గొన్నారు

## నత్తలమందు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మంజుల.

**తిరుమలగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త.**

ఈరోజు వెలిశాల గ్రామ సర్పంచ్ కుంభం మంజులసతీష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో గొర్లకు మరియు మేకలకు నట్టల మందుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్ల మేకల పెంపకదారులు డాక్టర్ చెప్పే సలహా సూచనల పాటించాలని ఆమె అన్నారు గొర్లకు బీమార్లు వచ్చినప్పుడు డాక్టర్లు చెప్పే మందులు వాడాలని ఆమె సూచించారు ఎ సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మర్రి వీర రెడ్డి యాదవ సోదరులు, గొర్రె పెంపకదారులు డాక్టర్ నవీన్ గ్రామ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## వార్త కథనానికి స్పందపైప్ లైన్ లీకేజీ కి మరమ్మత్తులు

**మోతె,డిసెంబర్ 29 ప్రభాత వార్త..**

మోతె మండలంలోని అన్నారి గూడెం గ్రామ శివారు లో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి పోవడంతో గత కొన్ని నెలలుగా తాగునీరు వృథాగా పోతుంది. ఈ సమస్యపై ఈ నెల 25 న మిషన్ భగీరథ పైప్ లైన్ లో లీకేజీలు అనే శీర్షికతో వార్త దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. వాటర్ గ్రిడ్ ఏఈ రుత్విక్ ఆధ్వర్యంలో సిబ్బంది లీకేజీ ఉన్న పైప్ లైన్ కు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించారు. దీంతో తాగునీటి వృథా పూర్తిగా నిలిచిపోయింది. మరమ్మతుల అనంతరం ఆయా గ్రామాలకు సక్రమంగా తాగునీటి సరఫరా ప్రారంభమైంది. దీంతో ఆయా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అర్వపల్లి ఇందిరమ్మ ఇండ్ల సమస్యపై శాసనసభలో మందుల సామెల్ గళం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 29 (ప్రభాత వార్త)**

సోమవారం తెలంగాణ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే మందుల సామెల్ జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిలిచిపోయిన అంశాన్ని లేవనెత్తుతూ,



లక్ష్మీ ృ నరసింహ స్వామి దేవాలయ భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించవద్దని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో పనులు ఆగిపోవడం వల్ల నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరడంతో పాటు, ఏసారీస్పి కాలువకు సంబంధించిన సమస్యలను కూడా ప్రస్తావించారు. అర్వపల్లి గ్రామంలో ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి ఇందిరమ్మ ఇండ్లకు త్వరలోనే శంకుస్థాపన చేయాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గ్రామ ప్రజలు, నాయకులు కోరుతున్నారని పేర్కొనగా, శాసనసభలో గ్రామ సమస్యలు చర్చకు రావడంతో అర్వపల్లి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నిధులు మురిగే ప్రమాదం.. పల్లె ప్రజల ఆరోగ్యం, భద్రత ప్రశ్నార్థకం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 29 (ప్రభాత వార్త)**

పేరుకు ప్రజా ప్రభుత్వం అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొమ్మాల గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె దవాఖాన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తై శిలాఫలకం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు ఆలస్యం కావడంతో మంజూరైన నిధులు మురిగిపోయే ప్రమాదం ఉందని, దీని వల్ల గ్రామ ప్రజలకు అందాల్సిన ప్రాథమిక వైద్య సేవలు మరింత ఆలస్యమవుతున్నాయని వారు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో



దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, శిలాఫలకాల వరకే పరిమితమైన సంక్షేమం కారణంగా పల్లె ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పల్లె దవాఖాన నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కొమ్మాల గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సూర్యాపేట వార్త

## బ్రహ్మోత్సవాలకు సూర్యప్రభ వాహనం బహుకరణ

**జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 29 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి-అమ్మవార్ల



ఊరేగింపులకు వినియోగించే రెండు లక్షల పదివేల రూపాయల విలువైన సూర్యప్రభ వాహనాన్ని కీ.శే. తుక్కాని రాధమ్మ, కీ.శే. తుక్కాని వీరారెడ్డి (వెలుగుపల్లి), కీ.శే. యారాల నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు (మిర్యాలగూడ) సోమవారం ఆలయ చైర్మన్ రెడ్డి రాజేందర్ రెడ్డికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో యారాల ప్రమీల, యారాల నర్సిరెడ్డి, యారాల ప్రభాకర్ రెడ్డి, యారాల జయకర్ రెడ్డి, యారాల దయాకర్ రెడ్డి, అయ్యాళపు ఉమామహేశ్వర్ రెడ్డి, నిరంజని పాల్గొనగా, ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు, ఆనంద్ దిక్షి త్, పవన్‌లతో పాటు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ఈ బహుకరణను ఘనంగా నిర్వహించారు. భక్తి భావంతో చేసిన ఈ సేవ భక్తుల ప్రశంసలను పొందింది.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్స్ అందజేత.

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేట విద్యార్థులు గత ఏడు రోజులుగా పిల్లలమర్రి మరియు పిన్నాయి పాలెం గ్రామాలలో నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా సోమవారం సామాజిక అంశాలైన అక్షరాస్యత, మద్యపానం, హరిత హారం, డ్రగ్స్, బాల కార్మిక వ్యవస్థ ల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భాను నాయక్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ , పెన్నులు , ఉత్తమ వాలంటీర్స్ కు బహుమతులు ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ శ్రీ పి. యాదయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రకృతి మాత్రమే నిస్వార్థమైన ప్రేమ అందిస్తాయని అన్నారు. మహనీయుల జీవిత చరిత్ర స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉద్యోగ భవిష్యత్తు బాటలు వేసుకోవాలన్నారు . విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు , రంగు రంగుల ముగ్గులు , క్రీడలు నిర్వహించి విద్యార్థులలో సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి గత ఏడు రోజులుగా నిర్వహించబడిన వివిధ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని సేవలు చాటుకున్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లుగా చీకూరి కృష్ణ మరియు గోరెంట్ల నవీన్ కుమార్ లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వారిని అభినందిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలు గ్రామంలో చేపట్టి అందరి ప్రశంసలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు కళాశాల సిబ్బంది ప్రసాద్ , వాసు , లలిత , ప్రతాప్ , వసంత లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ కళాశాల కృత్రిమ మేధ పై అవగాహన సదస్సు..

...... కోదాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, సిఎస్సి మరియు సివిల్ విద్యార్థినులకు ఐబీమ్ కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం కృత్రిమ మేధ పై అవగాహన సదస్సు నిర్వహించినట్టు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఐబీమ్ సీనియర్ శిక్షకులు సాయి రాఘవేంద్ర, గౌతమీ లు విద్యార్థినులకు కృత్రిమ మేధ యొక్క ప్రయోజనాలను వివరించారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వల్ల ఇంజనీరింగ్ విద్యార్థినులకు అభ్యాస సామర్థం పెరుగుతుందని, అలాగే ప్రాక్టికల్ నైపుణ్యాల అభివృద్ధి, మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్ వంటి రంగాలలో నిజ



జీవిత సమస్యలపై పని చేసే అవకాశం లభిస్తుందన్నారు, కృత్రిమ మేధ వల్ల సమయం ఆదా అ వుతుందని, గణితం, కోడింగ్, టెస్టింగ్, డి బగ్గింగ్ వంటి పనులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చేయడం వలన విద్యార్థినులు సృజనాత్మకతపై దృష్టి సాధించగలరన్నారు. భారీ డేటాను వేగంగా విశ్లేషించడం ద్వారా ప్రాజెక్ట్స్, పరిశోధన పత్రాలు, ఫైనల్ ఇయర్ ప్రాజెక్టులను ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా రీసెర్చ్ లో ఎంత గానో సహాయ పడుతుందని అన్నారు. ఇఫిషియల్ ఇంటిలిజెన్స్ పరిజ్ఞానం వల్ల విద్యార్థినులు ఇండస్ట్రీ అవసరాలకు అనుకూలంగా సిద్ధమవుతారని అన్నారు. సిఎస్సి, ఈసీఈ, ఎలక్ట్రికల్, సివిల్, ఇంజనీరింగ్ వంటి అన్ని శాఖల్లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, అధ్యాపకులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారము ఆయనను పాత్రికేయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు వచ్చేలా చూస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి పాత్రికేయులు సహకరించాలన్నారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రచారం జరిగేలా సహకరించాలన్నారు. పార్టీ నాయకులు, పాత్రికేయుల సహకారంతో రాజకీయంగా ఎదిగానని ముందు ముందు కూడా రాజకీయంగా మరిన్ని



పదవులు అధిరోహించేందుకు సహకరించాలన్నారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మహమ్మద్ అబ్జల్, ఏనుగుల వీరాంజనేయులు, గోపి, ఉపేందర్, రఫీ, రాంబాబు, లింగయ్య, చారి, మోత్కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులు గణిత టాలెంట్ టెస్ట్



కట్టంగూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త,

కట్టంగూరు మండలంలో టియయఫ్ ఆధ్వర్యంలో మ్యాస్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానిక్ అంజనేయులు (టిఎంఎఫ్ అధ్యక్షులు), బొడ్డుపల్లి వెంకటయ్య, రాంమోహన్ రెడ్డి, యు.వి.కె. దుర్గ, టీఎంఎఫ్ సభ్యులు హాజరై పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వి.శ్వేత, (వందుపట్ల) మొదటి స్థానం, ఎం.మోనిక, జి.వరుణ్ జడ్పీ హైస్కూల్ కట్టంగూర్ ద్వితీయ, తృతీయ స్తనాలు సాధించినారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొంక ఆంథోనీ అభినందనలు తెలుపుతూ వారు జిల్లా స్థాయిలో రేపు జరిగే గణిత టాలెంట్ టెస్టుకు అర్హత సాధించారని తెలిపారు.

## వాతావరణ మార్పును తగ్గించేందుకు వరి సాగులో యాంత్రీకర ణ

కట్టంగూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త,

కార్బన్ మింట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో రైస్ 360 - వాతావరణ మార్పును తగ్గించేందుకు వరి సాగులో మెరుగైన నీటిపారుదల, యాంత్రీకరణ అనే కార్బన్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తోందని కార్బన్ మింట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పిండిపోలు వెంకట్ తెలిపారు. ఈ ప్రాజెక్టును గోల్డ్ స్టాండర్డ్ కింద నమోదు చేయాలని ప్రతిపాదించబడిందని అన్నారు. మా సంస్థ ద్వారా వ్యవసాయ రంగంలో పెట్టే పెట్టుబడులను, ఫర్టిలైజర్ ను తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా చెరువు జమల పాలెం గ్రామంలో ఈ ప్రాజెక్టు కింద సాగు కు రైతులను ప్రోత్స హించమ న్నారు. మేము అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా అక్కడ మా ప్రయత్నం ఉందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం ఐటిపాముల వద్ద కట్టంగూర్ ఎఫ్ టి వో ద్వారా 450 ఎకరాలలో ఇలాంటి ప్రయత్నం ప్రారంభించా మని చెప్పారు. ఈ సందర్భంగా జనవరి 30న అయిటిపాముల గ్రామంలో సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉత్సాహంగా ఉన్న రైతులంతా హాజరుకావాలని కోరారు.

## కళావతి మృతి పలువురి సంతాపం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్, యాదవ సంఘం నాయకులు గొట్టే వెంకట రామయ్య సతీమణి సోమవారం గుండెపోటుతో మరణించారు. పట్టణానికి చెందిన పలువురు నాయకులు ఆమె పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించి గొట్టె రామయ్యకు ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు తన్నీరు మల్లికార్జున్, మాజీ జెడ్పిటిసి గల్ల వెంకటేశ్వర్లు, జక్కుల వెంకయ్య, అజీజ్ పాషా, మన్సూర్ అలీ, సుంకి సురేందర్ రెడ్డి మజీద్ మేస్త్రి, సైదా, నర్సిం గు వెంకటేశ్వర్లు, దగ్గుపాటి బాబురావు, కోతి సంపత్ రెడ్డి, ఎస్ కే టిక్కన్ జక్కుల రమేష్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, బొల్లెద్దు జైలు, రాయల వెంకటేశ్వర్లు, నమ్మెట సుబ్బరాజు, బొడ్డు గోవిందరావు, పోతన బోయిన రామ్మూర్తి, మేళ్లచెరువు మొక్కంటి, జాల గురవయ్య, ముషం సత్యనారాయణ, ములకలపల్లి సీతయ్య, పోతుల జ్ఞానయ్య, చింతిరియాల నాగయ్య, మీసాల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశిబిరాలను ఉపయోగించుకోవాలి

మేళ్ళచెరువుడిసెంబర్29 ప్రభాతవా ర్త

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో గల పశువైద్యశాలలో సోమవారం




స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్, మహాసిమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెఘా వైద్యశిబిరాన్ని స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఉచిత పశు వైద్యశిబిరాలను రైతులు పశువుల పెంపకందార్లు శ్రద్ధగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో వేలాది పశువులకు, గొర్రెలకు, మేకలకు ఉచిత వైద్యపరీక్షలు, ఉచితమందులు అందచేసారు. ఈ కార్యక్రమాలలో మైహోమ్ యూనిట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు, మాజీసర్పంచ్ పందిళ్ళపల్లి శంకరరెడ్డి, కాకునూరు భాస్కరరెడ్డి, చాగంరెడ్డి గోవిందరెడ్డి, శెట్టి రామచంద్రరావుతోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పశువైద్యులు, సిబ్బంది, అధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## ముక్కోటి ఏకాదశి కి ఆలయాలు ముస్తాబు

నడిగూడెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త :

నేడు నిర్వహించే ముక్కోటి ఏకాదశికి ఆలయాలు ముస్తాబయ్యాయి. ఉత్తర ద్వార దర్శనం నిర్వహించేందుకు ఆలయ కమిటీల సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వేకువజామున భక్తులు తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ఉత్తర ద్వార దర్శనము చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, శ్రీరంగాపురం, వేణుగోపాలపురం, రామాపురం తదితర గ్రామాలలో ఆలయాలను ముక్కోటి ఏకాదశి వేడుకలకు ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించేందుకు ఆలయ అర్చకులు ఆలయాల్లో తగిన ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వార దర్శనంతో పుణ్య ఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

మోటకొండూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

మండలంలో ని దిలావర్ పూర్ శివారులో ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పోలంకి సీతారాం మోట కొండూరు 11 కేవీ సబ్ స్టేషన్ నుండి ఇక్కుర్తి చామకూరి రైస్ మిల్లుకు వెళ్లే లైన్పై పనిచే స్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుదా ఘాతానికి గురై మరణిం చినట్లు మోటకొం డూర్ ఎస్ ఐ డి అశోక్ తెలిపారు పోలంకి సీతారాంతో పాటు మున్నా అన్సారీ,బజరంగి,సర్వ య్యముక్లేహ్ మోసిన్ కలిసి విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా గాయపడినట్లు తెలిపారు. గాయపడిన వారిని ఆలేర్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించా రని,మృతదే హాన్ని మార్చురీకి తరలించా రు,గాయపడిన నలుగురిని మెరుగైన చికిత్స కోసం యశోద సికింద్రాబాద్కు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు అవగాహన

డిండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త,



తెలంగాణ గురుకుల మోడల్ స్కూల్ విద్యార్థులకు నేల ఆరోగ్యంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నేల నమూనాలను ఎలా సేకరించాలో, పంట వైవిధ్య కరణ, నేల కాలుష్యం, నీటి కాలుష్యం ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి, మొక్కల సమగ్ర పోషక నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఏవో రెహానా, ఏఈఓ వెంకటేష్, సాయి పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను పరిశీలించి న సర్పంచి

కట్టంగూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వెనకాల ఉన్న పెద్ద వాగును, అదే విధంగా హైస్కూల్ రోడ్డులోని స్మశాన వాటికను సోమవారం కట్టంగూర్ నూతన సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ పరిశీలించారు. స్మశాన వాటికలో కంప చెట్లు దట్టంగా పెరిగి దహన సంస్కార కార్యక్రమాలకు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో అక్కడ కంప చెట్లను పూర్తిగా తొలగించి, ట్యాంక్ వద్ద నీటి సరఫరా సక్రమంగా ఉండే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శికి, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు కానుగు శ్రీను, పంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకి రాములు, కాపుగంటి శ్రీనివాస్, యర్కల సత్తయ్య, స్థానికులు ఉట్కూరి నగేష్, మాతంగి నాగార్జున నగేష్, నర్సింహ, కుమార్, మచ్చ శ్రవణ్, సాయి, వేణు పాల్గొన్నారు.

## సిఆర్పి రమేష్ కుటుంబానికి 2 లక్షల 20 వేల ఆర్థిక సాయం

హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 29, ప్రభాత వార్త :



స్థానిక జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల లింగగిరి పాఠశాల సముదాయము లో పనిచేస్తున్న సిఆర్పి రమేష్ గత రెండు నెలల క్రితం చనిపోయారు. అయన కుటుంబానికి హుజూర్ నగర్ మండలం లో పనిచేయుచున్న ఉపాధ్యాయులు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం జిల్లా స్థాయి సిఆర్పి లు, ఎంఆర్సి సిబ్బంది కలిసి రెండు లక్షల 20వేల రూపాయలు మొత్తాన్ని పోస్ట్ ఆఫీ స్ నందు ఫిక్స్డ్ డిపాజిట్ చేసి డిపాజిట్ పుస్తకాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా రమేష్ కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు. ఈ సందర్భం గా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ రమేష్ మృ తి బాధాకరమని వారి కుటుంబానికి జిల్లా విద్యా శాఖ తరఫున అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భూక్య సైదా నాయక్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి పెను గొండ శ్రీనివాస్ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేట్ స్కూ ల్ యాజమాన్యం ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 29




కర్ల రాజేష్ మృతికి కారకులైన ఎస్సై సురేష్ రెడ్డిని, పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తలపెట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారంతో మండల కేంద్రమైన చింతలపాలెంలో ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు చింత్రాల బాలచంద్రుడు మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి సస్పెండ్ ను అధికారికంగా ప్రకటించేంతవరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ధర్నాలు నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉంటాయని తెలియజేశారు. ఈ దీక్షకు, జిల్లా నాయకులు చిలక యేసు, గ్రామ శాఖ అధ్యక్షులు చింతిరాల గోపి, ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పి అనుబంధ సంఘాల నాయకులు రామారావు, నాగరాజు, ప్రభాకర్, శ్రీను, కొండలు, రాజు, సోమయ్య, ప్రకాష్, వెంకటేశ్వర్లు, కేతపల్లి శ్రీను లు

## ఛలో అసెంబ్లీ కి వెళ్తున్న మాజీ సర్పంచ్ ల అరెస్ట్

**హుజూర్ నగర్ క్రైమ్ ,డిసెంబర్ 29 ,ప్రభాతవార్త :** తమ స్వంత డబ్బులతో గ్రామాలను అభివృద్ధి చేసిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని హుజూర్ నగర్ మండల మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. సోమవారం తమ పాత బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కి వెలుతున్న మాజీ సర్పంచుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ తమ పదవీకాలం పూర్తయి సంవత్సరం దాటిన ఇప్పటివరకు బిల్లులు మంజూరు చేయకపోవడం దారుణమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అద్దంకి సైదేశ్వర రావు , షైక్ అలీ , కీత ధనమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.



# అటెండెన్స్ కోసమే కెసిఆర్ అసెంబ్లీకి వస్తున్నారా

### ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** అటెండెన్స్ కోసమే కెసిఆర్ అసెంబ్లీకి వస్తున్నారా లేక సభ్యత్వం రద్దు అవుతుందన్న భయంతోనే వస్తున్నారా స్పష్టం చేయాలని ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ అసెంబ్లీకి అటెండెన్స్ కోసమా వస్తున్నారా? లేక సభ్యత్వం రద్దు అవుతుందన్న భయంతోనా? అని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. తమ మోసాలను అసెంబ్లీలో చర్చిద్దామని, అన్ని అంశాలపై చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అయితే ఆ చర్చలకు కేసీఆర్ కూడా సిద్ధంగా ఉండాలన్నారు. కృష్ణా జలాల విషయంలో 299 టీఎంసీలు చాలని కేసీఆర్ స్వయంగా సంతకాలు పెట్టిన ఫైల్ తమ వద్ద ఉందని తెలిపారు. మీ పదేళ్ల పాలనపై, మా రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని కేసీఆర్‌ను సవాల్ చేశారు. ప్రజలు ఛీకొట్టినా కేసీఆర్ వక్రబుద్ధి ఇంకా మారలేదన్నారు. పార్టీ ఫిరాయింపుల గురించి కేసీఆర్ మాట్లాడుతుంటే నవ్వు వస్తోందని, పార్టీ ఫిరాయింపులకు పెద్దన్నలు కేసీఆర్, హరీష్ రావు అని వ్యాఖ్యానించారు. సంతలో పశువులను కొన్నట్లుగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. గ్రామాల్లో కేసీఆర్, కేటీఆర్ చిల్లర భాష ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. మీ పదేళ్ల పాలనలో రైతన్నలు, యువకులు మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఒకప్పుడు సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన



కేసీఆర్, మళ్లీ అదే సెంటిమెంట్‌తో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదని ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మీరు ధనిక రాష్ట్రంగా ఉన్నప్పుడు చేయని పనులను నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతాయుతంగా వ్యవహరించి సభా మర్యాదలు కాపాడాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడో వంతు సీట్లు గెలుచుకుందని తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో నిధుల కొరత కారణంగా సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడి, కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు.

## ఆలేరు రెవిన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ఆలేరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యఅసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడుతూ ఆలేరు నియోజక వర్గం విస్తీర్ణం, జనాభా పరంగా రాష్ట్రంలోని పెద్ద నియోజకవర్గాల్లో ఒకటిగా ఉందని పేర్కొ న్నారు. గత 20 సంవత్సరాలుగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రజల భావోద్వేగాలు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిర్ణయం అమలైతే ఆలేరు ప్రాంత అభివృద్ధి ప్రయాణంలో అది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. విస్తారమైన గ్రామాల పరిధి కలిగి, అధిక జనాభా ఉన్న రఘునాథపురం గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద గ్రామాలకు దూరంగా




ఉన్న ఆమ్లెట్ గ్రామాలకు రేషన్ సౌకర్యం అందుబాటులో లేక ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కొత్త రేషన్ షాపులు మంజూరు చేయాలని, లేదా డీలర్ల ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశాన్ని ముఖ్య మంత్రి ,సంబంధిత మంత్రులు సానుకూలంగా పరిగణించి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ విప్ ప్రభుత్వాన్ని కోరారు.

## అక్రమ మట్టి తరలింపుపై కలెక్టర్‌కు వినతి

బీబీనగర్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ పర్యావరణానికి, గ్రామ ప్రజల జీవనానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆందోలన నిర్వహించారు. అనంతరం అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. గ్రామ పరిధిలోని గోల్డెన్ ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూములు సహా సర్వే నంబర్లు 35, 37, 538, 554, 555, 563, 527, 570 తదితర ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాలుగా గ్రామానికి చెందిన కొందరు ఈ అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతూ, టిప్పర్ల ద్వారా భారీగా మట్టిని తరలిస్తూ కోట్లాది రూపాయలు అక్రమంగా ఆర్జించినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లను గ్రామస్తులు పట్టుకుని, డయల్ 100కు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి వచ్చి టిప్పర్లను వెళ్లిపోవాలని చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపించారు. అనంతరం ఆ మూడు టిప్పర్లను గ్రామానికి తీసుకువచ్చి నిలిపివేశారు. ఈ విషయమై



గతంలోనే ఎంఆర్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. దాదాపుగా రూ.25 నుంచి 30 కోట్ల విలువైన మట్టిని అక్రమంగా తవ్వి తరలించి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. మట్టి తవ్వకాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ సమస్య పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి

**భువనగిరి రూరల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న డ్రైనేజీ పనుల అవకతవకలు, ప్రజా సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కటింగ్ చేసిన రోడ్లను సిసి రోడ్లుగా ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని,2018 లో 12 లక్షల రూపాయలచే నిర్మించబడ్డ ఓపెన్ జిమ్ అస్తవ్యస్తంగా తయారైందని, సర్దార్



పటేల్ పార్క్ లో పిచ్చి చెట్లు పెరగడంతో మద్యపానం సేవిస్తున్నారని అన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రెండు మూడు రోజుల్లో మున్సిపల్ ఆఫీసును ప్రజలతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, నల్ల మాస్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ నరసింహ చారి, అశోక్ పట్టణ యువమోర్చా అధ్యక్షులు కోటేష్, రత్నపురం శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

*సూర్యాపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను,స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రైవేటు భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు వివరాలను సమర్పించాలని, అట్టి భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మార్చుకోవాలని, లేనిచో జనవరి 26నుండిఅట్టి,కార్యాలయాలకు అద్దెచెల్లింపులు,నిలిపివేయబడతాయనితెలిపారు.త్రైమాసికంలో వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, ఏ శాఖలోను అసంపూర్తిగా పెండింగ్ పనులు ఉండకూడదని కలెక్టర్ అన్నారు.గురుకులాల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ:తెలంగాణ ప్రభుత్వం 202627 విద్యా సంవత్సరం కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ అలాగే జనరల్ గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశాల కొరకు అలాగే 6 నుండి 9 వ తరగతి బ్యాక్ లాగ్ ఖాళీల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయటం జరిగిందని చివరి తేది 2101 2026 అని పరీక్ష తేది : 2202 2026 న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:09 వరకు ఉంటుందని దరఖాస్తు ను ఆన్ లైన్ లో సమర్పించాలని దరఖాస్తు చేసుకునేందుకు కులం, ఆదాయం, ఆధార్, బర్త్ సర్టిపికేట్,పాస్ ఫొటో,స్టడి కండక్ట్ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని విద్యార్థులు అందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికలెక్టర్,కోరారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 20 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి 5,వైద్య ఆరోగ్య శాఖ అధికారికి 5,ఎస్ ఈ ట్రాన్స్కో కు 4 మిగిలిన 20 దరఖాస్తులు వివిధశాఖలకిచెందినవని,మొత్తం 54 దరఖాస్తులు, వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు , ఆర్డీఓ వేణు మాదవ్, డిఎఫ్ఓ సతీష్, మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, ఇరిగేషన్ అధికారి, జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,సి పి ఓ కిషన్ నాయక్,డి ఈ ఓ అశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.





## అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించాలి

### .గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.

*సూర్యాపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా సమన్వయ కమిటీ సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడారు. అక్రిడిటేషన్ల జీవో 252 లో అభ్యంతరాలను సవరించాలని సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార, పక్ష,మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే,ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు. కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన వారిలో సూర్యాపేట జిల్లా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో కన్వీనర్లు ముషం హరి ప్రసాద్, లింగాల సాయిబాబా, తాందార్ పల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), కొంగల సతీష్ పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు.

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట, డిసెంబర్29, ప్రభాతవార్త:*

జిల్లాలో ఈ యాసంగి సీజన్లో రైతులకు సరఫరా చేసేందుకు యూరియా కొరత లేదని, అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్,పవార్, తెలిపారు.సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో రబీ సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలో యూరియా పంపిణీ




పై అధికారులతో సమీక్షి ంచారు.2025 యాసంగి సీజన్లో జిల్లాలో ప్రస్తుతం 10508 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేసేందుకు వివిధ సొసైటీలు, డీలర్లు,ఎన్ డి సి ఎం ఎస్, ఏ ఆర్ ఎస్ కె, మార్క్ఫెడ్ గోదాములలో అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. కాగా, ఇప్పటివరకు జిల్లాలో ఈ సీజన్ లో రైతులకు 32910 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లాలోని 544 సెంటర్ల ద్వారా యూరియాను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.యూరియా సరఫరాను ఎప్పటికప్పుడు తాను పర్యవేక్షి ంచడం జరుగుతున్నదని, ఎవరైనా ప్రైవేటు డీలర్లు , సహకార సంఘాలు, మార్క్ఫెడ్, తదితర సంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణం కన్నా ఎక్కువ పరిమాణంలో యూరియాను అమ్మినా లేదా అధిక ధరకు విక్రయించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అవసరమైనంత యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు యూరియా కై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద షామియానా తో పాటు, తాగునీటిని ఏర్పాటు చేయాలని,ప్రతి అమ్మకం కేంద్రంలో కనీసం 3 కు తక్కువ కాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా అమ్మకాలను ఉదయం 6 గంటల నుండి ప్రారంభించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. యూరియా కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 6281492368 కు సంప్రదించాలని ఆయన కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగయ్య, జిల్లా ఉద్యాన శాఖ డిడి కే .సుభాషిని, తదితరులు హాజరయ్యారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి.ఎస్.పి ప్రసన్నకుమార్..

*నూతనకల్.. డిసెంబర్ 29 ప్రభాతవార్త..*

సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ మండలం పోలీస్ స్టేషన్ ను సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం స్టేషన్ రికార్డ్స్,పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను,కేసు ఫైల్స్ ను,కోర్టు సంబంధిత వ్యవహారాలు, రిసెప్షన్,కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షి ంచారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలు , కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్,తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు.పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆదేశించారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని,మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలని, ప్రతి విషయమును రికార్డ్ లో నమోదు పరచాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి,వారి సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి,కొత్త వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు.సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ,బాలకార్మిక వ్యవస్థ,సిసి కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల వైద్యాధికారిగా భవాని బాధ్యతలు

*మోతె, డిసెంబర్ 29 ప్రభాత వార్త.*

.మోతె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మండల వైద్యాధికారిగా డాక్టర్ భవాని బాధ్యతలు స్వీకరించారు. చివ్వెంల మండలం నుంచి బదిలీపై మోతెకు వచ్చిన ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన డాక్టర్ యశ్వంత్ కాపుగల్లు కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ భవానిని వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# బేగంపేటలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

## ఆరుట్ల కమలాదేవి ఆశయాలను కొనసాగిస్తాం : చిగుర్ల లింగం

రాజాపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త : భూస్వాములకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి, సుమారు 40 సంవత్సరాల క్రితం ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో శాసన సభ్యురాలిగా గెలిచిన తొలి మహిళ ఆరుట్ల కమలాదేవి ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తారని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లి అనగారిన వర్గాల అభివృద్ధికి ఆరుట్ల వారు కన్న కలలను నిజం చేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం అన్నారు. సోమవారం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలో ప్రారంభించిన



ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆరుట్ల రామచంద్ర రెడ్డి కోడలు, ఆరుట్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుశీల దేవి మాట్లాడుతూ పేద విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ నైపుణ్యాలు నేర్చుకొని ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు దాదాపు మూడు నెలల పాటు బేగంపేటలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. గతంలో ఇదే కేంద్రంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని నిర్వహించామని, ఆ శిక్షణ ద్వారా గ్రామంలోని అనేక మహిళలు స్వయం ఉపాధి పొందారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇండ్ల అనుషా సుమన్, ఉపసర్పంచ్ బద్ధం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మూల పోచయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాహుపేట వెంకటయ్య, వార్డు సభ్యులు ఒగ్గు కర్ణకర్, జెల్ల భాస్కర్, నాగరం రామచంద్రం, తుల్సే ఇందు గణేష్ , చిగుళ్ల స్వాతి గణేష్ , గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇంజో దేవమని , గ్రామ శాఖ సహాయ కార్యదర్శి దేవి సత్తయ్య, ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజపేటలో శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర....

రాజాపేట డిసెంబర్ 29 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో సోమవారం శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర కొనసాగింది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుమారు నాలుగు గంటల పాటు గ్రామంలో ప్రధాన వీధులకుండా స్వామివారి రథయాత్ర సాగింది. వందలాది మంది భక్తులు



రథం వెంట నడుస్తూ భజన పాటలతో సాగారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్



శర్మ స్వామి వారి రథానికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం సందర్భంగా స్వామివారి నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు జననేత్రీ



మునగాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడప కు జననేత్రి అని మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు. మునగాల గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం తలపెట్టిన గడపగడపకు జననేత్రీ కార్యక్రమానికి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. గ్రామంలో నెలకొన్న అన్ని రకాల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు ఇంటింటికి వెళ్లి అట్టి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపిందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందినట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని ఒకటో వార్డు హరిజన కాలనీ నుంచి మొదలు పెట్టామన్నారు. రాజకీయా లకతీతంగా స్పందన రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని 14 వార్డుల్లో సైతం కార్యక్రమాన్ని నిర్వహించి దశలవారీగా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి ,మండల పార్టీ మాజీ అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్ కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల యుగంధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు వార్డు సభ్యులు ఎండి రషీద్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడుచుకోవాలి :డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



మునగాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త :యువత సన్మార్గంలో నడుచుకోవాలని కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నరసింహపురంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం లో వారం రోజులుగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి దిశగా పనిచేయటం అభినందనీయమన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుల లో రాణించాలన్నారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు పోయి గ్రామానికి పేరు తేవాలన్నారు. ఉన్న ఊరు అభివృద్ధితోపాటు గ్రామస్తుల ను చైతన్య పరచడం లో ముందు ఉండాలన్నారు. క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వేముల సత్యనారాయణ, రణబోతు పిచ్చిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, నీలా సత్యనారాయణ. పంచాయతీ కార్యదర్శ వెంకటేశ్వర్లు,గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు. షేక్ అజీజ్ మియా . అశ్విని . నరేష్. కామేశ్వరి. బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ సి కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

తుర్కపల్లి ,డిసెంబర్ 29 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలోని పీహెచ్సీ ఉప కేంద్రమును సోమవారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వంశీకృష్ణ సందర్శించారు. కేంద్రంలోని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. అనతి కాలంలోనే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వంశీకృష్ణ కొంతకాలం పాటు ప్రోగ్రాం ఆఫీసర్గా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం జిల్లాలోని డిప్యూటీ డిఎంహెచ్వో గా ప్రమోషన్ పొందిన వెంటనే పల్లెపహాడ్ ఉప కేంద్రాన్ని సందర్శించడంతో ఆయన్ను సన్మానించారు .

# సదుపాయాల కల్పనపై దృష్టి సారించిన సర్పంచ్



తుర్కపల్లి ,డిసెంబర్ 29 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు సర్పంచ్ సోమల వెంకటేశం అన్నారు సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మొట్టమొదటి జనరల్ బాడీ సమావేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి తీర్మానాలను చేశారు యాదగిరిగుట్ట రోడ్డు నుండి రామాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం, స్వర్ణపురి వాహనం ఏర్పాటు పలు వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, గ్రామపంచాయతీ వాటర్ ఫిల్టర్ రిపేర్, దుర్గమ్మ తల్లి ఆలయం నుంచి బోనాలమడుగు డ్రైనేజీ లైన్ నిర్మాణం ఏర్పాటు, రాముల గుట్ట రామాలయం నుంచి 100 మీటర్ల వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ ,వార్డు సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబార్ యాదిరెడ్డి పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాయం



రాజపేట డిసెంబర్ 29 ప్రభాతవా

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన ఎంగల్ దాస్ సిద్ధులు (45) కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం 50 కిలోల బియ్యాన్ని రఘునాథపురం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు కటకం వెంకటేష్ కటకం నాగభూషణ్ కలకుంట్ల పోచయ్య పొట్ట బత్తిని మల్లికార్జున్ వార్డు మెంబర్ తుంగ అక్షయ్ మార్క శివ గౌడ్ కటకం పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా రంగ నరేష్



రాజాపేట డిసెంబర్ 29 ప్రభాతవా

రాజపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా పాముకుంట గ్రామ సర్పంచ్ రంగా నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో



అధ్యక్షులుగా రంగ నరేష్ ఉపాధ్యక్షులుగా నడిమింటి నరేష్ ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి నరేష్ సహాయ కార్యదర్శిగా గొలుసుల అనూష కోశాధికారిగా గంధ మల్ల నవనీతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో 12 మంది సర్పంచులు రూప లక్ష్మీ రత్నమాల నరేష్ రాజు శిరీష జ్యోతి రాంజీ నవనీత అనూష తదితరులున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ ఈ సందర్భంగా వారిని సత్కరించి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత కార్యక్రమాలు

*సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రములోని ప్రభుత్వ మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రేసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు సంస్థ ఆదేశాల మేరకు రోడ్ భద్రతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం అధ్యాపకులు మరియు విద్యార్థులు కళాశాల నుండి పట్టణ ప్రధాన వీదుల ద్వారా ర్యాలి నిర్వహించారు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణ మరియు వాటి పర్యవసానాలకు సంబంధించిన అవగాహన కల్పించి సమాజ హితం కోరడమే ఈ కార్య క్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని కళాశాల ప్రిన్సిపల్ డా కె.రవీంద్రచారి తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించడం తోపాటు మనం ముందుగా ఆచరించి ఆదర్శంగా ఉండాలని కళాశాల ఏటీపీ ఏ, మానస, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ వార్డెన్ జి. లావణ్య, ఎన్ఎస్ఎస్, అధికారి వి.శ్రీవిద్య డా.కవిత, శ్రీలత, శైలజ, స్వాతి, సత్య నారాయణ , పూజిత, శిల్ప స్వాతి, సుష్మ నీలా కుమారి పాల్గొన్నారు....

## అసెంబ్లీలో టైగర్ ధామన్నకు సంతాప తీర్మానం

*జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 29 (ప్రభాత వార్త)*

తుంగతుర్తి మరియు సూర్యాపేట నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల మరణించడంతో,



సోమవారం అసెంబ్లీ శీతకాల సమావేశాల ప్రారంభంలో స్పీకర్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి ఆయన ప్రజలకు అందించిన సేవలు, పార్టీ అభివృద్ధికి చేసిన కృషి, మరియు నియోజకవర్గాల ప్రజల కోసం చూపిన అగ్రకృషిని గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సభ్యులు, సీనియర్ నేతలు మరియు మాజీ రాజకీయ నాయకులు ఈ సంతాప తీర్మానాన్ని గౌరవంగా విన్నారు, రాంరెడ్డి దామోదర్ రెడ్డి సేవలకు ప్రజల గౌరవం నిరంతరం కొనసాగుతుందని స్పీకర్ పేర్కొన్నారు.

## తుంగతుర్తి మండల ప్రజలకు అందుబాటులో ఉచిత ఫ్రీజర్

*తుంగతుర్తి . డిసెంబర్ 29. ప్రభాతవా*

అక్షర ఫౌండేషన్, సూర్యాపేట ఆధ్వర్యంలో, ఎస్ కె ఆర్ కన్ స్ట్రక్షన్స్ సూర్యాపేట వారి సౌజన్యంతో తుంగతుర్తి గ్రామ, పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత ఫ్రీజర్ ను తుంగతుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయానికి బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ



కలిగి ఉండాలని, పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం పడకూడదని అనే ఉద్దేశం తో ఫ్రీజర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైకుంఠదామ యాత్ర వాహనం త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. తుంగతుర్తి గ్రామ ,పరిసర ప్రాంత ప్రజలకు ఫ్రీజర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇట్టి ఫ్రీజర్లను అందజేసినట్లు తెలిపారు. విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను అభినందించారు. అక్షర ఫౌండేషన్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫ్రీజర్ కావలసిన వారు 95159 38163 , 7036259922 నంబర్లలో సంప్రదించి తీసుకు వెళ్లాలని కోరారు. దహన సంస్కారాలు పూర్తి అయ్యాక ఫ్రీజర్లను తిరిగి అక్కడే అప్పగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబు, ఉప సర్పంచ్ యలగందుల శ్రీను, పంచాయతీ కార్యదర్శి మడిపెద్ది శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిరసన

*తుంగతుర్తి. డిసెంబర్ 29. ప్రభాత వా*

మండల కేంద్రంలో కోర్టు నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు రోడ్డు నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ స్థానికులతో కలిసి



సోమవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్టర్, అధికారుల నిరక్ష్యంతో రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో దుమ్ము, ధూళితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కటకం సూరయ్య, షేక్. జాన్ సార్, బత్తుల జలేంధర్, కొండ రాజు, స్థానికులు ప్రతాప్, సోమయ్య, సుధాకర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

*తుంగతుర్తి. డిసెంబర్ 29. ప్రభాతవా*

బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తల కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పంచాయతీరాజ్ శాఖ రిటైర్డ్ ఈ ఈ తీపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి యమునమ్మ ఇటీవల మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలో నాగారం సాక్షి పత్రిక విలేఖరి భాష మేనకోడలు షాబీన మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి ,బండ రామారం



గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షులు చల్ల సాయి తాత చల్ల సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబం నా కుటుంబంతో సమానం అన్నారు.కష్టసుఖాల్లో బిఆర్ఎస్ ఎప్పుడూ తన కార్యకర్తల పక్షానే నిలుస్తుంది అని అన్నారు.పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా బలంగా నిలబడి భవిష్యత్తులో మరింత శక్తివంతమైన పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, గుండగాని రాములు గౌడ్,మోరిశెట్టి ఉపేందర్, దొంగరి శ్రీనివాస్, కల్లెట్లపల్లి శోభన్, గోపగాని శ్రీనివాస్, మట్టిపల్లి వెంకట్,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్వపల్లి 5వ వార్డు సభ్యుడి ప్రమాణ స్వీకారం

*జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 29 (ప్రభాత వార్త)*

అర్వపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 5వ వార్డు సభ్యుడిగా గెలుపొందిన మేడి సంపత్ సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ , అర్వపల్లి సర్పంచ్ చిల్లం చర్ల విద్యా సాగర్, కార్యదర్శి నవీన్ రెడ్డి ఆయనను అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీను, వార్డు సభ్యులు మామిడి మల్లేష్, మాతంగి రేణుక, పులిచర్ల స్నేహ,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుంభం సతీష్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి సాయిని మనోహర్, వీరస్వామి, కోటి ప్రసాద్, శ్రీకాంత్, ఉదయ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

*సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం ఎల్లతీస్తున్నారని, ఆరోపణలు కాకుండా ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జివివి గార్డెన్ లో జరిగిన సిపిఐ (ఎం )సూర్యాపేట జిల్లా విస్తృత సాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో రెండు ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు. ఈ రెండు ప్రభుత్వాలు కూడా 32వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఇంకా 42 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. 4, ఎకరాలు భూ సేకరణ, కాలువల నిర్మాణం, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. బీసీలకు42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల విషయంలో వివక్షత లేకుండా అర్హులైన వారందరికీ అక్రిడిషన్స్ కార్డులు ఇవ్వాలన్నారు. ఏ ఒక్క జర్నలిస్టుకు నష్టం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన హామీ కూడా అమలు కాలేదు అన్నారు. పాత పద్ధతిలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబి జీరాంజి పేరు పెట్టడం మహాత్ముని అవమానించడమేనని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుండగా బిల్లులో మార్పు తీసుకురాటం మూలంగా60 శాతం కేంద్ర ప్రభుత్వం,40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడం అర్థం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపైన భారం కలిగించే ఈ చర్యలను వెంటనే వెనుక తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో లక్షల మంది ఉపాధి హామీ ద్వారా ఉపాధి పొందుతున్నారని, వారి నోటిలో మట్టి కొట్టి విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. యూరియా బుక్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పడం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాప్ డౌన్లోడ్ కాక పోవడంతో రైతులు యూరియాను బుక్ చేసుకోలేక పోతున్నారని అన్నారు. అనేకమంది గిరిజనులు, నిరక్షరాశులయిన రైతులు యాప్ ద్వారా యూరియా పొందటం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే పాత పద్ధతిలో యూరియాను అందించాలని కోరారు. ఇప్పటికే గ్రామాలలో యూరియా కొరత ఉందని, ప్రభుత్వం తక్షణమే రైతాంగానికి కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ..సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కేంద్రంలో మూడవసారి అధికారంలోకొచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతూ అప్రజా స్వామీక పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేస్తున్న మతోన్మాద చర్యలను ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు, ఎన్కౌంటర్ల ద్వారా అణిచివేస్తుందన్నా రు వ్యక్తులను అరెస్టు చేయడం, బావ వక్రీకరణ స్వేచ్ఛపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. ప్రజాస్వామిక వాదులందరూ ఈ అరెస్టును ఖండించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీలు మద్యం, డబ్బు విచ్చలవిడిగా కుమ్మరించి గెలిచాయన్నారు. ఎన్నికల్లో ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు సిపిఐ (ఎం) కు అత్యధికంగా ఓట్లేసి గెలిపించారని వారికి సిపిఐ (ఎం )పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశం ప్రారంభానికి ముందు ప్రారంభ సూచికంగా సిపిఐ (ఎం )పతాకాన్ని సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించారు. సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, కోట రమేష్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్షి ్మ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శిలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులుతదితరులు పాల్గొన్నారు.

